

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 200 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం, 20, జూన్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# ప్రాణాంతక వేధింపులతో పైలం !






డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, ఛైర్మన్



## పోలీసులకు వేధింపులే ప్రామాణికమా !

కిందిస్థాయి పోలీసుల వేధింపులతో ఎ ప్రాణాలు పోతున్నాయి

ప్రాణాంతక సమస్యలు సృష్టిస్తున్నారు జర జాగ్రత్త

తెలుగు రాష్ట్రాల్లో పెరిగిపోతున్న పోలీస్ లాకప్ మరణాలు

యువతను విపరీతంగా కొట్టి చంపుతున్న పోలీసులు

రాజకీయ నాయకుల కొమ్ముకాస్తూ యువతపై రౌడీషీట్లు తెరుస్తున్నారు

అధికారం ముసుగులో సామాన్యులపై రాజకీయ క్రీడ లాడుతున్నారు

అమాయకులైన యువతను కిరాతకంగా కొట్టి చంపుతున్న పోలీసులు

లాక్ అప్ డెత్ లకు చర్యలు ఉండవా

పోలీసులే కొట్టి చంపాక చట్టాలు, న్యాయస్థానాలు ఎందుకు

రాజకీయ నాయకుల మెప్పుకోసం సామాన్య యువతను బలిగొంటున్నారు

నీట్ పరీక్ష వివాదం ఇంచుమించు అలాంటిదే

డాక్టర్ బరిగెల శివ




హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

సామాన్య ప్రజల రక్షణ ముసుగులో జరుగుతున్న రాజకీయాలను పోలీస్ ఉన్నతాధికారులు పసిగట్టలేకపోతున్నారని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు తక్కువజాతీయులను పోలీస్ స్టేషన్ల లకు పిలిపిస్తూ మొద్దులకు వేసి కిరాతకంగా కొట్టి చంపుతూ ఆనవాళ్లు లేకుండా చేసుకుంటున్నారని తీవ్రంగా దుయ్యబడ్డారు.రాజకీయ నాయకులకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న యువతను,సోషల్ మీడియాలో ప్రజా ప్రతినిధులకు వ్యతిరేకమైన పోస్టులు పెడుతున్న యువత పట్ల పోలీస్ అధికారులు తీవ్రమైన కఠినంగా వ్యవహరిస్తూ లేని కేసులలో ఇరికిస్తూ వాళ్లపై గొడవలు సృష్టిస్తూ అక్రమంగా కేసులు కడుతూ కావాలని రౌడీషీట్స్ నమోదు చేస్తూ చిత్రహింసలకు గురిచేసి మానసికంగా వేధించి చంపుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు. పోలీస్ ఉన్నతాధికారుల విలువలకు కట్టుబడి పని చేయాల్సిన కిందిస్థాయి పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్లను అడ్డాగా మార్చుకొని అడ్డమైన వ్యాపారాలకు తెరలేపుతూ కోట్లాది ఆస్తులను సంపాదించుకుంటడమే కాకుండా రాజకీయ నాయకులకు దోచిపెడుతున్నారని దేశవ్యాప్తంగా తీవ్రమైన విమర్శలు వస్తున్నాయన్నారు. చట్టాలను రక్షించాల్సిన పోలీసులు సామాన్యులపై ఉక్కుపాదం మోపడమేందంటూ ప్రజాస్వామ్యమే బిత్తరపోయే పరిస్థితులు ఎదురవుతున్నాయన్నారు. ప్రతి రాష్ట్రంలో సర్వసాధారణంగా ఉత్పన్నమయ్యే సమస్యలలో ప్రజాప్రతినిధుల చెంచాగాళ్లు పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరుగుతూ స్టేషన్

- మిగతా 2లో..

## పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు

తెలంగాణలో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి


విద్యార్థులకు యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ అందచేత

విద్యామంత్రిగా తానే నిరంతర పర్యవేక్షణ

ఎల్బీ స్టేడియం కార్యక్రమంలో

సిఎం రేవంత్ రెడ్డి

2



## మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

స్కూల్ పిల్ల భద్రతపై యాజమాన్యాలదే బాధ్యత

స్కూల్ యాజమాన్యాలతో భేటీఓ సిపి సజ్జన్నార్

6



## కేంద్రం నిర్ణయం మేరకే కొంటే మీరెందుకు ?

కాంగ్రెస్‌ది రైతు వ్యతిరేక విశ్వాస ఘాతక ప్రభుత్వం

రాహుల్ జన్మదినం రోజే రైతు డిక్లరేషన్‌కు చెల్లుచీటీ

2


## సేవామూర్తి అస్తమయం


దేహదానంతో చిరంజీవిగా నిలిచిన లక్ష్మీనారాయణ

ఉపాధ్యాయుడిగా వేలాది మందికి జ్ఞానదీపం... వృద్ధాశ్రమ స్థాపకుడిగా మానవసేవ

మరణానంతరం కూడా వైద్య విద్యార్థుల కోసం భౌతిక కాయం దానం

7





## నీట్ పరీక్ష నిర్వహణపై నిర్లక్ష్యం వద్దు

పేరుకే మాత్రమే పరీక్ష నిర్వహించకండి

లక్షలాది వైద్య విద్యార్థుల ప్రాణాలు దాగి ఉన్నాయి

జాతీయ వాదులంటూ నీట్ పరీక్షను ఆగం చేశారు

మానసిక వేదనకు లోనై 20కి పైగా విద్యార్థులు చనిపోయారు

కేంద్ర విద్యా శాఖ ఎంత మొద్దు బారిపోయిందో స్పష్టంగా కనిపిస్తోంది

పకడ్బందీ నీట్ పరీక్ష రోజు యోగ "డే" అంటూ ఆటంకాలు సృష్టిస్తున్నారు

పరీక్ష నిర్వహణ కన్నా మోసాలకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు

పరీక్షా కేంద్రాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

విద్యార్థులకు నిమిషం సమయాన్ని వృధాగా కోల్పోనివ్వద్దు

విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే సహించేది లేదు : డాక్టర్ బరిగెల శివ

3

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

**నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు**
**తెలంగాణలో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు**
**ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి**
**విద్యార్థులకు యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ అందచేత**
**విద్యామంత్రిగా తానే నిరంతర పర్యవేక్షణ**
**ఎల్బీ స్టేడియం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,జూన్19(జై భీమ్ న్యూస్):**

దేశ బవిష్యత్ పాఠశాలల్లోనే ఉందని గ్రహించి, అందుకు అనుగుణంగా తెలంగాణ విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామని అన్నారు. పేదలు ఆత్మన్యూన తకు లోనుకకాకుండా వారి పిల్లలకు కూడా ప్రైవేట్ తరహా విద్యను అందిస్తున్నామని అన్నారు. అందుకోసం విద్యార్థులు ఆత్మగౌరవంతో పాఠశాలకు వెళ్లేందుకు ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. అందుకోసం విద్యాశాఖను తానే స్వయంగా నిర్వహిస్తున్నానని చెప్పారు. నగరంలోని ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం ప్రారంభించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో కిట్లు అందించారు. వసతి గృహ విద్యార్థులకు 10, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ భాషా ప్రయుక్తరాష్ట్రంగానో, పాలనా సౌలభ్యం కోసమో ఏర్పడింది కాదని ఈసందర్భంగా అన్నారు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, విద్యార్థుల ఆత్మబలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, ఉపాధి కోసం ఎంతోమంది త్యాగాలు చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంది.. వాటిని పునరుద్ధరించాలన్నదే తన సంకల్పమని అన్నారు. విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారు. గత పాలకుల అరాచకంతో రాష్ట్రానికి పందేళ్ల నష్టం జరిగింది. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించి ప్రక్షాళన చేపట్టాం అని వివరించారు. విధ్వంసమైన విద్యాశాఖను వికాసం వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు కేటాయించాం. వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు ఖర్చు చేస్తున్నాం. వీటిని భావితరాల భవిష్యత్తును నిర్ణయించే పెట్టుబడులుగా భావిస్తున్నాం. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇలా బోర్డు పెట్టే పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. ఉద్యోగులకు జీతాల మాదిరిగానే ప్రతినెలా ఒకటో తేదీన విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో హాస్టల్ విద్యార్థులకు ఈ ఛార్జీలు పెంచలేదని, తాము అధికారంలోకి వచ్చాక పెంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# కేంద్రం నిర్ణయం మేరకే కొంటే మీరెందుకు ?

**కాంగ్రెస్‌ది రైతు వ్యతిరేక విశ్వాస ఘాతక ప్రభుత్వం**
**రాహుల్ జన్మదినం రోజే రైతు డిక్లరేషన్‌కు చెల్లుచీటీ**
**రైతులపై విషం కక్కిన సిఎం రేవంత్ రెడ్డి**
**రెండు బస్తాల యూరియాతో మిర్చి రైతులు ఏం కాను**
**మీడియా సమావేశంలో ప్రభుత్వంపై హరీష్ విమర్శలు**

**సిద్దిపేట,జూన్19(జై భీమ్ న్యూస్):**

కేంద్రం కనీస మద్దతు ధర నిర్ణయించిన పంటలను మాత్రమే కొంటామంటే ఇక మీరెందుకని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. పేపర్ లెస్ కేబినెట్ అన్నారని.. కానీ మీది విశ్వాసం లేని కేబినెట్ అని అభివర్ణించారు. మీది విశ్వాఘాతుక ప్రభుత్వమని రేవంత్ రెడ్డి సర్కారుపై నిప్పులు చెరిగారు. పంట కొనుగోలుపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసిందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం నాడు రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషం కక్కారని మండిపడ్డారు. శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరంగల్‌లో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. ఆయన జన్మదినం రోజే ఆ డిక్లరేషన్‌ను తెలంగాణ సీఎం బొందపెట్టారని హరీశ్ రావు విమర్శించారు. ధాన్యం ఏదైనా కనీస మద్దతు ధరతోపాటు బోనస్ కూడా ఇస్తామని నాడు రాహుల్ గాంధీ వరంగల్ వేదికగా ప్రకటించారని గుర్తు చేశారు. కానీ అందుకు భిన్నంగా కేంద్రం చెప్పిందే కొంటాం.. ఎంత కొనమంటే అంతే కొంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెలిపారు. తన బాధ్యత నుంచి తప్పించుకుంటుందంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం కొన్నా కొనకపోయినా.. అన్ని పంటలు కొన్నది కేసీఆర్ ప్రభుత్వమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన నిర్ణయం మార్చుకోవాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. కేంద్రం ఎంఎస్‌పి ప్రకటిస్తుంది తప్ప మక్కలూ, జొన్నలు కొనదా? అని అసహనం వ్యక్తం చేశారు. పప్పు దినుసులు, వేరుశనగ 25 శాతం మాత్రమే కేంద్రం కొనుగోలు చేస్తుందన్నారు. అంటే మిగతా పంటను రైతులు బయట అమ్ముకోవాలా? అని ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. దళారుల దయాదక్షిణ్యంపై రైతులు ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొందని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేంద్రం కొంటుందని.. మిగతా పంటను రైతులు ఏం చేయాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలంటున్న రైతులకు ప్రభుత్వం భరోసా ఇస్తుందా అని అడిగారు. తడి గుడ్డతో రైతుల గొంతును రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోస్తుందన్నారు. రైతులు జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయన్నారు. ఎకరాకు రెండు బస్తాల యూరియా మాత్రమే.. అదీ నెలకు ఒకటి చొప్పున ఇస్తారట అంటూ ఆయన ఆందోళన చెందారు. రైతులంటే మీకు ఎందుకు ఇంత చిన్నచూపు అని మంత్రులను ఆయన ప్రశ్నించారు. యూరియా ఇచ్చే తెలివి కూడా లేదా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. మిర్చి రైతులు ఎకరాకు ఐదారు యూరియా బస్తాలు వాడుతారని.. మరి మీరు రెండే ఇస్తే మిగతాది ఎట్లా అని ప్రశ్నించారు. కేంద్రం 30 శాతం యూరియా ధరలు పెంచిందని వివరించారు. రెండు బస్తాల ఆలోచన విరమించుకోవాలని ప్రభుత్వానికి ఆయన హితవు పలికారు. 45 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయిల రైతు బంధు ఇస్తామన్నారని.. 90 రోజులు అయ్యిందని.. ఇప్పటికీ రైతుల ఖాతాల్లో నగదు మొత్తం పడలేదని విమర్శించారు. ఎకరాకు రూ.15 వేలు అన్నారని చెప్పారు. 2024-25 వానాకాలం పంటకు ఒక్క రూపాయి ఇవ్వలేదని.. పూర్తిగా ఎగ్గొట్టారని తెలిపారు. ల్గ÷తుబంధు కింద కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం 5 పంటలకు రైతులకు రూ.29,358 కోట్లు బకాయి పడ్డిందని అన్నారు. రైతు బీమా ఆగలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చెప్పారని గుర్తు చేశారు. మరి ఈ ఏడాది జనవరి నుంచి నేటి వరకు రైతు బీమా ఆగిందా? లేదా చెప్పాలని మంత్రులను ఆయన బల్ల గుద్ది ప్రశ్నించారు. దీనిపై చర్చకు ఏ ఊరుకైనా పోదాం వస్తారా అని మంత్రులకు ఆయన సవాల్ విసిరారు. మొత్తం రాష్ట్రంలో 7,600 మందికి బీమా రాలేదని గణాంకాలతో సహా హరీశ్‌రావు వివరించారు. ఎందుకు భీమా రావడం లేదంటే.. ప్రభుత్వం ప్రీమియం కట్టలేదన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం మీరు కేబినెట్‌లో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అన్ని పంటలు యథావిధిగా కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. తప్పుడు నిర్ణయం తీసుకున్నందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని

# ప్రాణాంతక వేధింపులతో పైలం

మొదటి పేజీ తరువాయి




అధికారులను ప్రలోభాలకు గురి చేస్తూ మభ్యపెడుతూ వాళ్లకు గిట్టని వాళ్లకు పడని నిరుపేద యువతను పోలీస్ అధికారులచే దాడులు చేయిస్తూ విపరీతంగా కొట్టిస్తూ స్టేషన్స్ అధికారుల రూపంలో పరోక్ష వేదింపులకు పాల్పడుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.చాతనైతే వాళ్లకు స్థాయి కలిగిన నాయకులతో పోటీపడాలి గాని కూలి నాలి పని చేసుకునే సాధారణ యువతపైకు స్టేషన్స్ అధికారులను ఉసిగోల్పడం ద్వితీయ శ్రేణి రాజకీయ నాయకులైన చంచగాల్లను పెంచి పోషించే నాయకులకు ప్రజాప్రతినిధులకు, ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులకు బంధువులకు తగదని గుర్తు చేశారు.అధికార పదవులను అనుభవించడం కోసం ప్రభుత్వాలు మారుతున్న అనుకూల, ప్రతికూల సందర్భంలో పార్టీలు మారిన రాజకీయ నాయకులు అందరూ పవిత్రులైనట్లు ప్రచారం చేసుకుంటుంటే వాళ్లను ప్రశ్నించే చేతగాని దద్దమ్మలు రాజకీయ దిగజారుడు పనులకు తలొగ్గుతూ సామాన్య ప్రజలను మోసగిస్తున్నారని అధికారం అడ్డం పెట్టుకొని విచక్షణ రహితంగా దాడులు చేయిస్తున్నారని హెచ్చరించారు.సామాన్య ప్రజలకు మేలు చేస్తామని భగవంతుని మీద ప్రమాణం చేసి రాజకీయ పదవులు అనుభవిస్తున్న ప్రజాప్రతినిధులు ప్రజల ఉసురు పోసుకోవడం గమనిస్తుంటే భగవంతుని మీద చేసిన ప్రమాణం కూడా బజారునకు లాగుతున్నట్లు ఉందని,ఇంచుమించు రాజకీయ నాయకుల జీవితాలు కూడా బజారునకీర్చబడే విధంగా జీవిస్తున్నారని అలాంటి ప్రజాప్రతినిధులు అలాంటి రాజకీయ నాయకులు కర్మ సిద్ధాంతాలను కర్మ ఫలాలను అనుభవించక తప్పదు అంటూ హెచ్చరించారు.ఏ రాష్ట్రంలో చూసిన పోలీస్ ఉన్నతాధికారులు ఉన్నతమైన భావాలతో సామాన్య ప్రజల రక్షణార్థం ప్రవేశపెడుతున్న కీలకమైన సూచనలను కీలకమైన ఉత్తర్వులను అనుసరించాల్సిన స్టేషన్స్ అధికారులు వాళ్ల ఇష్టానుసారమైన పద్ధతులలోనికి మార్చుకుంటూ పై స్థాయి అధికారుల నిజాయితీని నిష్పక్షపాతాన్ని ప్రజాసేవను సామాన్య ప్రజల రక్షణను పొందబెడుతున్నారని హెచ్చరించారు.సామాన్య ప్రజలను వేధించే క్రమంలోపై స్థాయి పోలీస్ అధికారులను ప్రలోభాలు పెడుతూ తప్పుడు సమాచారాన్ని చేరవేస్తూ రాజకీయ నాయకుల కొమ్ముగాస్తున్నారని, రాజకీయ నాయకులు ఊడిగం చేస్తున్నారని హెచ్చరించారు.ప్రజల తరపున నిలబడలేని పోలీస్ అధికారి ఉద్యోగంలో కొనసాగడం కన్నా ఉద్యోగం వదులుకొని వ్యాపారం చేసుకోవడం ఉత్తమమని గుర్తు చేశారు.సామాన్యులను చిత్రహింసలు పెడుతూ వేధిస్తున్న అధికారులకు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులపై ఉన్నటువంటి క్రిమినల్ కేసులు నేరారోపణ కేసులు అక్రమాస్తుల సంపాదన కేసులు బ్యాంకులను లూటీలు చేసిన కేసులు వ్యాపారాలలో అక్రమంగా సంపాదిస్తున్న వాటిపై నిర్వహించబడుతున్న కేసులపై ఒక్క పోలీస్ అధికారి మాట మాట్లాడడం లేదని వాళ్ల మౌనం వెనకాల దాగి ఉన్నటువంటి అంతరార్థమే సామాన్య ప్రజలను చిత్రహింసలు పెట్టే ఆలోచనలు కలిగినట్లుగా ఉంటుందని కేవలం ఐదు సంవత్సరాల రాజకీయ పదవిలో కొనసాగుతూ పది తరాలు తిన్నా కూడా తరగని ఆస్తులు సంపాదించుకుంటున్న కిందిస్థాయి పోలీస్ అధికారుల చరిత్ర సోషల్ మీడియాలో చిత్రమైన హోదాలో ప్రచారాలు చేయబడుతున్నాయని అయిప్పటికీ వాటిని గుర్తించకపోవడం అవివేకం లాంటిదన్నారు.

**నో ఫ్రెండ్లీ పోలీసింగ్ అందరికా కొందరికా.!**

తెలుగు రాష్ట్రాల పోలీస్ ఉన్నతాధికారులు ఇరు రాష్ట్రాల డీజీపీలు ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహణతో పోలీసు వ్యవస్థ బలపడడం లేదని భావించి స్ట్రాంగ్ పోలీసింగ్ నిర్మించడం కోసం నో ఫ్రెండ్లీ పోలీస్ అనే సిద్ధాంతాలను అమలులోనికి తీసుకొని వచ్చి శాంతి భద్రతలకు పోలీస్ శాఖను బలమైన శక్తిగా తీర్చిదిద్దుతూ ప్రజలకు పోలీస్ శాఖ రక్షణ వలయంగా నిలవాలని ఉన్నతమైన భావాలతో పోలీసు శాఖలో నూతనమైన ఆలోచనలను అమలులోనికి తీసుకు వచ్చిన సందర్భంలో ఏ స్టేషన్లో చూసిన అధికార పదవిలో ఉన్న రాజకీయ నాయకులకు గౌరవప్రదమైన మర్యాదలు కల్పిస్తూ సామాన్యమైన యువతను చిత్రవదపెట్టే పనిలో నిమగ్నమై ఇదే అదునుగా చేసుకొని స్టేషన్లోనికి పిలుసుకొని రోజుల తరబడి రహస్యమైన గదులలో పెట్టి వేస్తూ చిత్రహింసలు పెట్టి కొట్టి చంపుతున్నారని పోలీసులు కొట్టే దెబ్బలు తట్టుకోలేక కొంతమంది ఆత్మహత్యలు చేసుకుంటుండగా దెబ్బలు తింటూ తట్టుకోలేక లాక్ అప్ డెత్ లోనే చనిపోతున్న యువతను తెలుగు రాష్ట్రాల ప్రజలు గమనిస్తున్నారని గుర్తు చేశారు.చట్టం పరిధి కేసు నమోదు చేసి న్యాయస్థానాల్లో ప్రొడ్యూస్ చేయాల్సిన సందర్భాలనుండి విచక్షణ రహితంగా కొట్టి చంపేస్తాయికి చట్టాన్ని దిగజారుస్తున్న స్టేషన్స్ అధికారుల గౌరవప్రదమైన హోదాను తెలుగు ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకోవాలో పోలీసు ఉన్నతాధికారుల ఉన్నతమైన భావాలకు చెందిన సమాలోచనలు సామాన్య ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయని గుర్తిస్తున్నారో తెలుగు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పోలీస్ ఉన్నతాధికారులు డ్రగ్స్ నియంత్రణకు,గంజాయి మాఫియా నియంత్రణకు,ఈవ్ టీజింగ్లకు పాల్పడుతున్న వ్యక్తులను కఠినంగా శిక్షించడం కోసం,భూకబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులను చట్టపరంగా శిక్షించడం కోసం,సైబర్ నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులను కఠినంగా శిక్షిస్తూ చట్టం ముందు దోషులుగా నిలబెట్టడం కోసం,అక్రమాస్తుల సంపాదనలో భాగంగా రాజకీయ పార్టీలు మారి సామాన్యులను వేధిస్తున్న చెంచా గాళ్లను, అల్లరి మూకలను పసిగడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించే విధంగా కఠినమైన నిర్ణయాలను అమలు పరచడం కోసం,పోలీసు ఉన్నతాధికారులు చేస్తున్న ఉన్నతమైన ప్రయత్నాలకు పూర్తి భిన్నంగా సాధారణ యువతపై కావాలని గొడవలు సృష్టిస్తూ అక్రమంగా దాడులు చేయిస్తూ పైగా వాళ్లపైనే కేసులు కట్టించి రౌడీషీట్స్ లాంటివి నమోదు చేసి వాళ్ళ జీవితాల్లో తీవ్రమైన మచ్చను వేయడమే కాకుండా చట్టాలకు న్యాయస్థానాలకు విరుద్ధమైన కేసులు కట్టి రాష్ట్రస్థాయి పోలీస్ ఉన్నతాధికారుల భావాలకు గొప్ప ఆలోచనలకు తూట్లు పోడుస్తున్నారని హెచ్చరించారు.నో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఒక్క అధికార పార్టీకే అనుకూలంగా ఉంటే మిగతా ప్రజలందరూ పోలీసు వ్యవస్థలకు సన్నిహితులు కారా అంటూ సూటిగా గుర్తు చేశారు.తెలుగు రాష్ట్రాల్లో ప్రతి జిల్లా పోలీస్ కార్యాలయాల్లో,ప్రతి పోలీస్ కమిషనరేట్ కార్యాలయాల్లో,ప్రతి రాష్ట్ర పోలీస్ కార్యాలయాల్లో,పోలీస్ అధికారులు ఉన్నత భావాలు పోలీస్ అధికారుల మనోభావాలు సంపూర్తిగా క్రింది స్థాయి కులాలకు క్రింది స్థాయి వర్గాలకు చెందిన సాధారణ ప్రజలను రక్షించడం కోసం క్షేత్రస్థాయి కృతనిచ్చయంతో విధులు నిర్వహించే విధంగా ఉంటుండగా క్రిమినల్ గాళ్ళపై నేరగాళ్లపై భూకబ్జాదారులపై సైబర్ నేరగాళ్ళపై చూపించాల్సిన కఠినమైన శిక్షలను అన్ని స్టేషన్స్ అధికారులు వాళ్లు చూపిస్తున్న పోలీస్ జూలుం సాధారణ యువతపై సామాన్య ప్రజలపై ఉక్కుపాదం మోపబడుతుందని దానికి అంతటి కారణం స్టేషన్స్ అధికారులు రాజకీయ నాయకులు అండతో అక్రమమైన లంచాలకు మరుగుతూ అక్రమమైన సంపాదనకు మరుగుతూ రెండు సంవత్సరాల మూడు సంవత్సరాల స్టేషన్ అధికార పదవులలో లెక్కలేనంత డబ్బును సంపాదిస్తూ లంచాలకు మరగడమే కాకుండా అన్ని రకాల సౌకర్యాలను, సౌలభ్యాలను పొందుకుంటూ సాధారణ ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళా పోలీస్ ఉన్నతాధికారుల సేవలు వెలకట్టలేనివని మారుతున్న కాలానుకులాలకు అడుగునంగా ప్రణాళికలను చేసుకుంటూ మహిళలనే కాకుండా శాంతి భద్రతలను రక్షించడంలో మహిళా పోలీస్ ఉన్నత అధికారులకు,మహిళా పోలీస్ ఉన్నతాధికారులే సాటిగా నిలుస్తున్నారని గుర్తు చేశారు.

**పోస్టింగుల కోసం పాకులాట... ఉత్తరాల కోసం ఉరుకులాట..**

తెలుగు రాష్ట్రాల్లో ఏ పోలీస్ స్టేషన్లో చూసిన ఎస్సైలు, సిఐలు,రెండు సంవత్సరాల స్టేషన్స్ అధికార పదవుల కోసం రాజకీయ నాయకుల ఉత్తరాలు సంపాదించుకోవడానికి తీవ్రంగా పోటీపడుతూ నాయకుల చుట్టూ ఉరుకులాడుతుండడం పోలీసు వ్యవస్థ విలువలను రాజకీయ నాయకుల ఉత్తరాల దగ్గర తాకట్టు పెట్టినట్టుగా ఉందన్నారు.ఎక్కువ మంది రాజకీయ నాయకులు వాళ్లకున్న వ్యాపారాలను వాళ్లకున్న రాజకీయ కక్షలను వాళ్లకున్న భూకబ్జాలను పెంచి పోషించుకోవడం కోసం వాళ్లకు అనుకూలమైన ఎస్సైలకు సీఐలకు సిఫారసు లేఖలను కేటాయిస్తూ అనైతికంగా లక్షలకు లక్షల రూపాయలు పోస్టింగ్ల కొరకు దండుకుంటున్నారని విపరీతమైన నిందలు మోయాల్సి వస్తున్న సందర్భంలోనే రాజకీయ నాయకుల ఉత్తరాల కోసం పోటీపడుతూ పైస సంచులతో రాజకీయ నాయకుల సమయాల కోసం ప్రదక్షిణలు చేస్తున్న విషయాలను ఇరు రాష్ట్రాల పోలీస్ "బాసులు" ఎందుకు పరిగణలోనికి తీసుకోవడం లేదంటూ గుర్తు చేశారు.పోలీస్ ఉన్నత అధికారుల భావాలను కిందిస్థాయి పోలీసులు రాజకీయ నాయకుల మెప్పుకోసం పనంగా పెడుతుంటే సామాన్య ప్రజలకు రక్షణ ఎలా లభిస్తుందని సూటిగా అడిగారు.రాత్రింబగళ్లు తీవ్రమైన ఆలోచనలతో ప్రజల హక్కులను కాపాడడం కోసం తీవ్రమైన ప్రయత్నాలు చేస్తున్న పోలీస్ ఉన్నతాధికారుల శ్రమను రాజకీయ నాయకుల ఉత్తరాలకు తాకట్టు పెట్టడం దేనికి నిదర్శనమో ఉత్తరాలు ఇచ్చే రాజకీయ నాయకులకు సిగ్గు శరం లేకుండా ఉత్తరాలు పొందుకొనే అధికారులు బహిరంగంగా తెలపాల్సి ఉందన్నారు.పోలీస్ పోస్టింగులు పొందుకొని రాజకీయ నాయకులకు ఊడిగం చేయకూడదు అనే కనీసకు పరిజ్ఞానం ఉండాలి కదా అంటూ నిలదీశారు.తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడిగా పెరిగిపోతున్న రాజకీయ నాయకుల ఉత్తరాలకు పలికే ధర ప్రజాస్వామ్య విలువలను భారత రాజ్యాంగ హక్కులను దిగజారుస్తుందన్నది ప్రతి ఒక్కరు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.డబ్బు సంపాదన కోసం ఎవరినైనా ఏమైనా చేస్తాము అని భావిస్తున్న కిందిస్థాయి పోలీసులు వాళ్లకు కూడా కుటుంబాలు ఉంటాయన్న సంగతి బంధువులు ఉంటారన్న సంగతి మర్చిపోకూడదు అంటూ హెచ్చరించారు.క్రింది స్థాయి పోలీస్ అధికారులలో నీతి నిజాయితీ నిబద్ధత నియమాల కోసం ఉన్నత అధికారుల గౌరవాన్ని కాపాడడం కోసం,ప్రజాసేవ కోసం పనిచేస్తున్న వాళ్లు లేకపోలేదని అలాంటివాళ్లు సంవత్సరాల కాలం పాటు పోస్టింగులు లేకుండా లూప్ లైన్లో ఉద్యోగాలు చేస్తున్నారని, అలాంటి వాళ్ళ సేవలను ఉపయోగించుకోవడానికి పోలీస్ ఉన్నతాధికారులు తెలుగు రాష్ట్రాలలోని పోలీస్ స్టేషన్లను అలాంటి పోలీస్ అధికారులకు పోస్టింగులు కల్పిస్తూ మెరిట్స్ ఆధారంగా సీనియార్టీ ఆధారంగా రావలసిన పోలీస్ పోస్టింగ్లను రాజకీయ ఉత్తరాలకు పణంగా పెట్టకూడదని కోరారు.అదే సందర్భంలో పోలీసుల పోస్టింగులకు ఉత్తరాలు ఇస్తామంటూ ప్రలోభాలకు గురి చేస్తున్న రాజకీయ నాయకులు పోలీసు విలువలను బలిగొంటున్నారని నిలదీశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ అనే కాకుండా దేశవ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా తెలంగాణ పోలీస్ శాఖకు ప్రత్యేకమైన గుర్తింపు ప్రత్యేకమైన గౌరవం ప్రత్యేకమైన హోదా ఉన్నదన్న సంగతిని మరిచిపోయి కొంత శాతం కిందిస్థాయి పోలీసు అధికారులు ప్రభుత్వ ఉద్యోగులమనే విషయాన్ని మరిచిపోయి రాజకీయ నాయకుల కొమ్ముగాస్తు రాజకీయ నాయకులు వ్యాపారాలకు కాపలదారులుగా వ్యవహరిస్తూ భూకబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులను కాపాడుతూ,న్యాయం కోసం,రక్షణ కోసం స్టేషన్స్ కు వస్తున్న మహిళలను వెంటాడి లొంగదీసుకుంటూ విచ్చలవిడిగా దుబారా పనులకు దారులు వేస్తున్నారని వీటన్నిటిని దగ్గర కోణంలో పసిగడుతున్న పోలీస్ ఉన్నత అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నిర్దిష్టమైన సూచనలు చేస్తూ పోలీస్ పోస్టింగుల కేటాయింపులలో పోలీస్ ఉన్నతాధికారుల సూచన మేరకు మాత్రమే పోలీస్ పోస్టింగులు కేటాయించబడే విధంగా బహిరంగ చట్టం రూపొందించబడితే సాధారణ ప్రజలకే కాకుండా రాజకీయ వర్గాలకు కూడా తప్పకుండా సమన్యాయం జరుగుతుందనే సదుద్దేశాన్ని బలపరిచిన వారు అవుతారని గుర్తు చేశారు.సామాన్య యువత సాధారణ ప్రజల మానప్రాణాలతో చెలగాటలాడుతున్న కొంత శాతం కిందిస్థాయి పోలీస్ అధికారులు రాజకీయ నాయకులకు మాత్రమే సేవ చేస్తామని భావిస్తే స్టేషన్ పోస్టింగులు వదులుకొని పోలీసు ఉద్యోగాలను వదులుకొని రాజకీయ నాయకుల వద్ద వ్యాపారాలు చేసుకోండి అంటూ స్పష్టంగా గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర పోలీస్ విధివిధానాలు బయటి దేశాలకు పాకుతుండగా కిందిస్థాయి పోలీస్ అధికారులు చేస్తున్న బలవంతపు దాడుల వల్ల రాష్ట్ర పోలీసు వ్యవస్థ అప్రతిష్ట పాలు కావాల్సి వస్తుందని ప్రతి ఒక్కరు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో ఎనలేని మార్పులు ఎనలేని గౌరవాలు సంభవిస్తున్న తరుణంలో కిందిస్థాయి నుండి పోలీసు వ్యవస్థ పరువుకు గోతులు తోడుతున్న వ్యక్తుల వల్ల పోలీసు వ్యవస్థ పరువు ప్రమాదంలో పడే ఆస్కారం లేకపోలేదు అన్నారు.దీనికి అంతటికి పరిష్కారం తెలంగాణ రాష్ట్ర పోలీస్ బాస్ తక్షణమే ప్రభుత్వంతో మాట్లాడి హోం మంత్రితో మాట్లాడి,ముఖ్యమంత్రితో మాట్లాడి,రాజకీయ నాయకుల సిఫారసు లేఖలతో పోస్టింగులు కేటాయించడం అనేది పూర్తిగా నిర్మూలించబడే విధంగా చొరవ చూపాలని అలాంటప్పుడే పోలీసు వ్యవస్థపై రాష్ట్ర ప్రజలకే కాకుండా బయటి రాష్ట్రాల ప్రజలకు దేశ ప్రజలకు ప్రపంచంలో ఉంటున్న తెలుగుజాతీయులకు అందరికీ పోలీస్ శాఖపై గౌరవప్రదమైన విశ్వాసం పెరుగుతుందని గుర్తించాల్సి ఉంటుందన్నారు.




# నీట్ పరీక్ష నిర్వహణపై నిర్లక్ష్యం వద్దు

**పేరుకే మాత్రమే పరీక్ష నిర్వహించకండి**
**లక్షలాది వైద్య విద్యార్థుల ప్రాణాలు దాగి ఉన్నాయి**
**జాతీయ వాదులంటూ నీట్ పరీక్షను ఆగం చేశారు**
**మానసిక వేదనకు లోనై 20కి పైగా విద్యార్థులు చనిపోయారు**
**కేంద్ర విద్యా శాఖ ఎంత మొద్దు బారిపోయిందో స్పష్టంగా కనిపిస్తోంది**
**పకడ్బందీ నీట్ పరీక్ష రోజు యోగ "డే" అంటూ ఆటంకాలు సృష్టిస్తున్నారు**
**పరీక్ష నిర్వహణ కన్నా మోసాలకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు**
**పరీక్షా కేంద్రాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి**
**విద్యార్థులకు నిమిషం సమయాన్ని వృధాగా కోల్పోనివ్వద్దు**
**విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే సహించేది లేదు**
**డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

జాతీయవాదం ముసుగులో దేశద్రోహం జరుగుతుందని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు.దేశవ్యాప్తంగా ఈనెల 21న ఆదివారం రోజు నిర్వహించబడుతున్న నీటి పరీక్ష కొరకు అన్ని రాష్ట్రాల నుండి లక్షలాదిమంది విద్యార్థులు సిద్ధపడుతుండగా,పరీక్ష నిర్వహణ కొరకు పోలీసు అధికారులు పడుతున్న శ్రమ మహాద్భుతం అంటూ కొనియాడారు.పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను నిర్వహించడంలో పోలీస్ వ్యవస్థ చిన్న లోపాలకు తావివ్వకుండా వందకు 100 శాతం సఫలీకృతం అవుతున్న తొలి శాఖగా పేరు తెచ్చుకుంటుండగా,మిగతా శాఖలతో పోల్చుకుంటే సమర్థవంతమైన విధులు నిర్వహిస్తున్నారని అభినందించారు,దేశవ్యాప్తంగా ఉన్నటువంటి వేలాది పరీక్ష కేంద్రాలు నీట్ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులను రెండు గంటల ముందు హాల్లోనికి అనుమతించి సరిగ్గా పరీక్ష రాయాల్సిన సమయానికి ముందు బబ్లింగ్ కొరకు 15 నిమిషాల ఆలస్యాన్ని పాటిస్తూ ప్రశ్న పత్రాన్ని అందించడం, పరీక్ష పూర్తవుతున్న సమయంలో మరో 15 నిమిషాల ముందు సమాధాన పత్రాన్ని తీసుకోవడం ఈ విధంగా సమయపాలనలో వ్యత్యాసాన్ని పాటిస్తూ 30 నిమిషాల పాటు విద్యార్థుల సమయాన్ని వృధాపరుస్తున్నట్లు పలు పరీక్ష కేంద్రాల అధికారులపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయని వాటిని తక్షణమే నీట్ పరీక్ష నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాల అధికార యంత్రాంగం గుర్తించాలని తెలిపారు.పరీక్ష రాస్తున్న విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యాలను కల్పిస్తూ పూర్తిస్థాయి బాధ్యతలు వహించాల్సిన అవసరం పరీక్షా కేంద్రాల అధికారులపై ఉంటున్నట్లుగా గుర్తించకపోతే నీట్ పరీక్ష నిర్వహణ జిల్లా యంత్రాంగం వాళ్లపై కఠినమైన చర్యలు తీసుకునే ఆస్కారం ఉంటుందని మర్చిపోకూడదన్నారు.ఇప్పటికే దేశవ్యాప్తంగా మొదటిసారి నిర్వహించబడిన నీట్ పరీక్ష రద్దవడంతో లక్షల మంది విద్యార్థులు రోడ్డున పడ్డారని కొంతమంది మానసిక వేదన గురై బలవన్మరణాలకు పాల్పడి మరణించినట్లుగా తెలిపారు.ఉన్నపాటుగా దేశం మొత్తం నీట్ విద్యార్థులకు మద్దతు తెలుపుతూ ప్రతి రాష్ట్రంలో ధర్నాలు నిర్వహిస్తూ కేంద్ర శాఖ మంత్రి రాజీనామా కొరకు పోరాటాలు చేస్తుండగా ఆలోపే జాతీయ వాదులు అంటూ విద్యార్థుల ప్రాణాలు కోరుకునే దుర్మార్గులు రోడ్లపై వచ్చి నీట్ విద్యార్థుల కొరకు మద్దతు తెలుపుతూ ధర్నాలు చేస్తున్న వ్యక్తులపై దాడులకు పాల్పడుతున్నారని అదే సందర్భంలో దేశవ్యాప్తంగా ధర్నాలకు పిలుపునిచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ అధ్యక్షుడు అభిజిత్ దీప్కే పై బహిరంగంగా దాడికి పాల్పడి జాతీయవాదులమంటూ దేశ ప్రజలపై నీట్ విద్యార్థులపై వాళ్లకున్న ఆవేశపూరితమైన క్రూరత్వాన్ని వెళ్ళగక్కారన్నారు.ఈనెల 21న పకడ్బందీగా జరగబోయే నీట్ పరీక్ష నిర్వహణ రోజే ఆర్ఎస్ఎస్ కు సంబంధించిన కొంతమంది వ్యక్తులు యోగ "డే "అంటూ సోషల్ మీడియాలో వికృత చేష్టలకు పాల్పడుతున్నారని పరీక్ష నిర్వహించబడుతున్న సందర్భంలోనే విద్యార్థుల జీవితాలపై మరో కుట్రపూరితమైన ప్రభావం చూపించబడే విధంగా యోగ డే నిర్వహిస్తామంటూ తప్పుడు సాంకేతాలను తప్పుడు సమాచారాలను తప్పుడు భావాలను సమాజంపై రుద్దుతూ విద్యార్థులపై ఏ విధమైనటువంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారో దేశ ప్రజలు ఉద్యమకారులు మేధావులు ప్రజాసంఘాలు అర్థం చేసుకోవాలన్నారు.దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న నీట్ పరీక్షకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని అలాంటి పరీక్ష సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు సైతం పరీక్ష నిర్వహించబడుతున్న విధానానికి మానసికంగా ఆర్థికంగా ఆటంకాలు సృష్టించబడే విధంగా యోగా నిర్వహిస్తున్నాం హాజరుకాండంటూ తప్పుడు సంకేతాలను పంపడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద శాంతి భద్రతల కోసం విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారుల మనసును దారి మళ్ళించడం కోసం తీవ్రంగా కుట్రలు పన్నుతున్నారని అలాంటి ప్రభుత్వ ఉద్యోగుల కార్యకలాపాలపై పోలీసు అధికారులు నిఘా వేయాల్సిన అవసరం ఉందన్నారు.రెండవ దఫా నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు మనోధైర్యం కోల్పోకుండా మనోవేదన పడకుండా మొక్కవోని విశ్వాసంతో మానసిక ధైర్యంతో పరీక్షకు హాజరై ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణత సాధించి మొదటి పరీక్ష నిర్వహణలో పొందుకోలేని మార్కుల కన్నా అధికంగా పొందుకొని కేంద్ర ప్రభుత్వానికి దీటైన సందేశాన్ని ఇవ్వాలని సూచించారు.సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరై మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంగా పరీక్ష రాయాలని సూచించారు.



# మళ్లీ బకరా అవుతున్న జర్నలిస్టులా..?

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

తెలంగాణ ఉద్యమంలో కలంతో పోరాడిన జర్నలిస్టుల పరిస్థితి నేడు దయనీయంగా మారింది. రాష్ట్ర సాధన కోసం రోడ్లపైకి వచ్చి, ఉద్యమ వార్తలను ప్రజలకు చేరవేసి, తెలంగాణ ఆకాంక్షను ప్రపంచానికి చాటిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిన ప్రభుత్వాలు మాత్రం ఏళ్ల తరబడి మాటలతోనే కాలం గడుపుతున్నాయి. జేఎన్జే హౌసింగ్ సొసైటీ సభ్యులు ప్రభుత్వంపై నమ్మకంతో తమ కష్టార్జిత డబ్బులను చెల్లించారు. కొందరు భార్యల పుస్తెలు తాకట్టు పెట్టి డబ్బు సమకూర్చారు. మరికొందరు అప్పులు చేసి చెల్లింపులు చేశారు. తమ కుటుంబానికి ఒక సొంత ఇల్లు వస్తుందనే ఆశతో ప్రభుత్వానికి డబ్బులు కట్టారు. కానీ వారి ఆశలు నేటికీ నెరవేరలేదు. ఇన్నాళ్లు కోర్టు కేసులు అడ్డంకి అని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పులు కారణమని చెప్పారు. ప్రభుత్వాలు బాధ్యత నుంచి తప్పించుకున్నాయి. కానీ జర్నలిస్టుల జీవితాలు, వారి కష్టాలు, వారి ఆర్థిక పరిస్థితులు ఎవరికీ కనిపించలేదు. జర్నలిస్టులు ధనవంతులు కాదని, అధిక వేతనాలు పొందే వర్గం కాదని, కుటుంబాలను నెట్టుకొస్తున్న సాధారణ ప్రజలేనని పాలకులు గుర్తించలేదు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టుల సమస్య పరిష్కరిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీ అమలుకు బదులుగా కొత్త కారణాలు చెబుతోంది. స్థలాలు ఇవ్వగలిగే అవకాశం ఉన్నప్పటికీ, న్యాయపరమైన అంశాల పేరుతో సమస్యను ఫ్యూచర్ సిటీ వైపు మళ్లించారు. అక్కడ కూడా స్పష్టత లేకుండా కేబినెట్ సబ్ కమిటీ పేరుతో మరోసారి కాలయాపన జరుగుతోందనే భావన జర్నలిస్టుల్లో బలపడుతోంది. నిజంగా ఇవ్వాలనే సంకల్పం ఉంటే నిర్ణయాలు గంటల్లో జరుగుతాయి. ఇవ్వకూడదనే ఉద్దేశం ఉంటే కారణాలు సంవత్సరాల పాటు కొనసాగుతాయి. జర్నలిస్టుల విషయంలో ప్రస్తుతం జరుగుతున్నది కూడా ఇదేననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను విమర్శల మధ్య నిలబెట్టే పరిస్థితిని కూడా కొందరు సృష్టిస్తున్నారని జర్నలిస్టులు భావిస్తున్నారు. అసలు సమస్యకు పరిష్కారం చూపకుండా బాధ్యతను వ్యక్తులపై మోపడం సరైన విధానం కాదని అంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులను ఉపయోగించుకున్న ప్రభుత్వాలు, అధికారంలోకి వచ్చిన తర్వాత వారి న్యాయమైన డిమాండ్లను పక్కన పెట్టడం బాధాకరం. తెలంగాణ కోసం పోరాడిన జర్నలిస్టులు నేడు తమ హక్కు కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం విచారకరం. జర్నలిస్టులు దానం అడగడం లేదు... తాము చెల్లించిన డబ్బుకు సంబంధించిన హక్కును కోరుతున్నారు. ఉపకారం అడగడం లేదు... ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరుతున్నారు. ప్రత్యేక సౌకర్యాలు అడగడం లేదు... న్యాయం మాత్రమే కోరుతున్నారు. ఒకప్పుడు "టీ తాగేలోపు సంతకం పెడతా" అని చెప్పిన నాయకత్వం నిజంగా తలచుకుంటే, టీ సిద్ధమయ్యేలోపు ఫైల్ కూడా సిద్ధమవుతుంది. కానీ సంకల్పం లేకపోతే కమిటీలు, నివేదికలు, సమావేశాలు, న్యాయపరమైన కారణాలు అంతులేని కథగా మారిపోతాయి. ఇకనైనా ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. తెలంగాణ కోసం కలంతో పోరాడిన జర్నలిస్టుల పట్ల న్యాయం చేయాలి. లేకపోతే "జర్నలిస్టులను మరోసారి బకరా చేశారు" అనే భావన మరింత బలపడుతుంది. – డాక్టర్,బరిగెల శివ, జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్.






డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# నేడు అన్నదాత సుఖీభవ నిధుల విడుదల

**రూ.3,125 కోట్లు పంపిణీకి రంగం సిద్ధం**
**46.85 లక్షల మంది రైతు కుటుంబాలకు లబ్ది**
**లింగంగుట్లలో అందచేయనున్న సిఎం చంద్రబాబు**

అమరావతి,జూన్19(జై భీమ్ న్యూస్):

రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు అన్నదాత సుఖీభవ నిధులను ఎపి ప్రభుత్వం నేడు విడుదల చేయనుంది. శనివారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని లింగం గుంట్లలో జరిగే కార్యక్రమంలో ఈ నిధులను సీఎం చంద్రబాబు నాయుడు విడుదల చేయనున్నారు. 2026–27 ఆర్థిక సంవత్సరంలో తొలి విడత నగదును అన్నదాతల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ ద్వారా ఈ ఏడాది తొలి విడతగా రూ.3,125 కోట్లు పంపిణీ చేయనున్నారు. ఈ నగదు ద్వారా 46.85 లక్షల మంది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. మరో వైపు శనివారం ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం కింద నిధులను విడుదల చేస్తోంది. పశ్చిమ బెంగాల్ హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేలు చొప్పున నగదు జమ కానుంది. దీంతో కేంద్రం, ఏపీ ప్రభుత్వం ఒకే రోజు రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి. ఇంకో వైపు జూన్ 30వ తేదీన రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రోజు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మధిరలో నిర్వహించే సభలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిధులను విడుదల చేయనున్నారు.

# పెళ్లైన రెండు నెలలకే విషాదం..

**భర్త అనుమానాలు, వేధింపులతో యువతి ఆత్మహత్య**
**ఇంట్లో,బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భార్యపై నిఘా..**
**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

థానే (జై భీమ్ డెస్క్)



పెళ్లై రెండు నెలలు కూడా పూర్తికాకముందే ఓ నవవధువు ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన మహారాష్ట్రలోని థానేలో చోటుచేసుకుంది. భర్త అనుమానాలు, నిరంతర వేధింపులు, అత్తింటి వారి హింసను భరించలేక యువతి ప్రాణాలు తీసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసుల వివరాల ప్రకారం, థానేకు చెందిన నితిన్ తిల్కర్ అనే వ్యక్తికి విశాఖ తిల్కర్ అనే యువతితో ఈ ఏడాది ఏప్రిల్ 30న వివాహం జరిగింది. పెళ్లి తర్వాత కొద్ది రోజుల పాటు భార్యను ప్రేమగా చూసుకున్న నితిన్, అనంతరం ఆమెపై అనుమానాలు పెంచుకున్నట్లు తెలుస్తోంది. భార్య ప్రతి కదలికను గమనించేందుకు ఇంట్లోనే కాకుండా ఇంటి బయట కూడా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశాడని సమాచారం. విశాఖ ఎవరితో మాట్లాడినా అనుమానంతో ఆమెను తరచూ దూషిస్తూ, కొట్టేవాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా అత్తింటి వారు కూడా వేధింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. పక్కింటి మహిళతో మాట్లాడిందనే కారణంతో విశాఖపై దాడి చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. భర్త, అత్తింటి వారి వేధింపులు తట్టుకోలేక తీవ్ర మనస్తాపానికి గురైన విశాఖ ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు తీసుకుంది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. మృతురాలి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతురాలి తల్లి మాట్లాడుతూ, కట్నంలో భాగంగా ఇవ్వాల్సిన బహుమతులు ఇవ్వలేదనే కారణంతో తమ కుమార్తెను అత్తింటి వారు వేధించారని ఆరోపించారు. వేధింపుల గురించి విశాఖ తరచూ ఫోన్ చేసి ఏడుస్తూ చెప్పేదని, ఆమెను ఇంటికి తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తున్న సమయంలోనే ఈ దారుణం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు కేసును అన్ని కోణాల్లో విచారిస్తూ, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

# పాత క్లాస్‌మేట్ పేరుతో మోసం..

**మహిళపై అత్యాచారం,రూ.4 లక్షల దోపిడీ**
**మత్తుమందు ఇచ్చి ప్రైవేట్ వీడియోలు చిత్రీకరణ.. బెదిరింపులతో వేధింపులు**



నాగ్‌పూర్(జై భీమ్ డెస్క్)

పాత క్లాస్‌మేట్‌ను నమ్మి కలిసేందుకు వెళ్లిన ఓ మహిళ దారుణ మోసానికి గురైన ఘటన మహారాష్ట్రలో వెలుగుచూసింది. మహిళకు మత్తుమందు ఇచ్చి ఆమె ప్రైవేట్ ఫొటోలు, వీడియోలు చిత్రీకరించిన నిందితుడు, వాటిని అడ్డుపెట్టుకుని పలుమార్లు అత్యాచారానికి పాల్పడటమే కాకుండా రూ.4 లక్షలు దోచుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం, నాగ్‌పూర్‌కు చెందిన ఓ మహిళ తన పాత క్లాస్‌మేట్ అయాజ్ మదారేను 2025 ఫిబ్రవరి 8న ఓ హోటల్‌లో కలిసింది. ఈ సందర్భంగా మహిళ తాగిన కూల్‌డ్రింక్‌లో మత్తుమందు కలిపిన అయాజ్, ఆమె స్పృహ కోల్పోయిన తర్వాత ప్రైవేట్ ఫొటోలు, వీడియోలు తీశాడని ఆరోపణలు ఉన్నాయి. అనంతరం ఆ ఫొటోలు, వీడియోలను చూపిస్తూ మహిళను బెదిరించి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని, ఆమె నుంచి సుమారు రూ.4 లక్షలు వసూలు చేశాడని పోలీసులు తెలిపారు. అలాగే మహిళను బలవంతంగా మతం మార్చేందుకు కూడా ఒత్తిడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. రోజురోజుకు వేధింపులు పెరగడంతో బాధిత మహిళ తన భర్త సహాయంతో పోలీసులను ఆశ్రయించింది. ఫిర్యాదు ఆధారంగా అయాజ్ మదారేతో పాటు అమీన్ షేక్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనంతరం మధ్యప్రదేశ్‌లో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియోలో నిందితుడు మహిళను వేధిస్తుండగా, "నన్ను విడిచిపెట్టు" అంటూ ఆమె వేడుకుంటున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. కాగా, బాధిత మహిళ భర్త భారత వైమానిక దళం (ఎయిర్‌ఫోర్స్)లో ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు సమాచారం.

# సమాచార హక్కు చట్టం సామాన్యుని ఆయుధం

**ఆర్టిఐ చేతిలో అధికారుల బాగోతాలు బట్టబయలైపోతున్నాయి**
**అధికారుల బండారాలు బయట పెట్టేది ఆర్టిఐ ఒకటే**
**అధికార జులుం ఆర్టిఐ ముందు తలగ్గాల్సిందే**
**ప్రభుత్వ కార్యాలయాల పరిరక్షణ ఆర్టిఐ చట్టంతోనే సాధ్యం**
**ఉద్యమకారులకు ఊపిరి లాంటిది ఆర్టిఐ చట్టం**
**నకిలీ అధికారుల నిజరూపాన్ని బయటపెడుతుంది ఆర్టిఐ చట్టం**




**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

సమాచార హక్కు చట్టాన్ని(ఆర్టిఐ) శాసిస్తున్న ప్రభుత్వ వెబ్ సైట్స్ ఆర్టిఏ రూపంలో సమకూర్చాల్సిన రహస్య సమాచారాన్ని భద్రంగా ఉంచుతున్నారు. సాధారణ సమాచారాన్ని వెబ్ సైట్స్ లో పెడుతున్నారు. ప్రతి ప్రభుత్వ ఆఫీసులలో అధికార పరమైన పరిపాలన అంశాలపై ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా నిర్వహించబడుతున్న సమావేశాల్లో తీసుకోబడుతున్న నిర్ణయాల పట్ల నిర్ణయాలను అమలు పరుస్తున్న చర్యలను ప్రజా క్షేత్రమైన ప్రభుత్వ వెబ్ సైట్స్ లో ఎందుకు పొందు పరచడం లేదు అని వందల కోట్ల ప్రశ్నలు ఉత్పన్నం ఆవుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికార హోదలో కొనసాగుతున్న ఏ వ్యక్తి ఐనా అటు ప్రభుత్వనికి కానీ, ఇటు ప్రజలకు కానీ జవాబుదారీ తనాన్ని ప్రదర్శచాల్సింది పోయి, అధికార దుర్వినియోగనికి పాల్పడుతూ, అవినీతి అక్రమాలకు పాల్పడుతూ, అధికార హోదలో సొంత ప్రభుత్వ కార్యాలయలను నిర్వీర్యం చేస్తూ, సమాచార హక్కు చట్టం అనేసరికి అధికార హోదాను పక్కకు నెడుతూ, వ్యక్తి గత ప్రతిష్టను దెబ్బ తీస్తున్నారని సమాచార హక్కు ఆర్జీదారులపై నిందలు వేస్తున్నారు. అధికార హోదలో ప్రభుత్వ జీతాలు తీసుకొనగా లేనిది, అధికార హోదలో రికార్డులలో నమోదు చేయబడిన ఆర్డర్లు రూపంలో పరిపాలన కొనసాగించగా లేనిది సమాచార హక్కు చట్టం కింద వివరణ కోరితే, ప్రజలకు న్యాయ బద్ధంగా ఇవ్వవలసిన ఆధారాలను రహస్యమైనవి అంటూ తప్పించుకుంటున్నారు. అంతే కాకుండా అవినీతి అక్రమాలు, అధికార దుర్వినియోగనికి పాల్పడిన ప్రతి అధికారి ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారిగా కొనసాగిన కాలం పాటు రూపొందించిన ఆధారాలను, రికార్డులను పూర్తిగా దొంగిలిస్తూ, పూర్తిగా మాయం చేస్తూ, అక్రమ సామ్రాజ్యాలను పెంచి పోషిస్తున్నారు. ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేయాలనే దుర్బుద్ధి కలిగిన ఇలాంటి అధికారుల బండరాలను బయట పెట్టడం కోసం, ప్రభుత్వ కార్యాలయాలను, ప్రభుత్వ కార్యాలయాల ఆస్తులను సంవృద్ధిగా కాపాడటం కోసం ఏర్పాటు చేయబడినదే సమాచార హక్కు చట్టం--2005. సామాన్యుని హక్కులు ఏ ప్రభుత్వ కార్యాలయాల్లో ఐతే అణిచివేయబడుతున్నాయో, అలాంటి సామాన్యులు చట్టాలతో, న్యాయ స్థానాలతో సంబంధం లేకుండా వాళ్ళ హక్కులను స్వతహాగా కాపాడుకోవడం కోసం సామాన్యుని చేతిలో రక్షణ కవచంగా ఉపయోగపడుతున్న సమాచార హక్కు చట్టం రూపకర్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత నేత డావైఎస్. రాజశేఖర్ రెడ్డి కోట్ల మంది ప్రజల సామాన్య హక్కుల రక్షణ కోసం ఆర్టిఐ అనే రక్షణ వలయాన్ని చట్టం రూపంలో మలిచి ప్రజలకు అందించారు. ఆర్టిఐ చట్టం రూపం దాల్చిన విధానం, రాను రాను అవినీతి అక్షరామార్కులకు అండగా కొంత మేర సవరణలు చేయబడినప్పటికిని, అల్టిమేట్ గా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, న్యాయ,ప్రధానమంత్రితో సహా,న్యాయ స్థానాలు, చట్టాలు, (ఆర్టిఐ), సమాచార హక్కు చట్టానికి భయపడుతూ,ప్రభుత్వ కార్యాలయాల్లోని ఆధారాలను రహస్యంగా ఉంచడం కోసం చేసుకుంటున్న ప్రయత్నంలో భాగంగా ఇంతటి శక్తివంతమైన వారైనా సామాన్యుని సమాచార హక్కు చట్టంకింద భయపడాల్సిందే అలాంటి రోజులను సామాన్యులకు హక్కుగా కల్పించిన నిరంతర కీర్తి ప్రతిష్టుడు రాజశేఖర్ రెడ్డి ఆజాను మహానుభావుడుగా ఆర్టిఐ రూపంలో వెలుగొందుతూనే ఉన్నారు.

## ఓఆర్ఆర్‌పై 11 ఏళ్ల బాలుడితో లగ్జరీ కారు డ్రైవింగ్

**వైరల్ వీడియోతో వెలుగులోకి ఘటన**
**తండ్రిపై కేసు నమోదు... కారు సీజ్ చేసిన పోలీసులు**

**హైద్రాబాద్,19 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్)పై 11 ఏళ్ల బాలుడు లగ్జరీ కారు నడిపిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. వీడియో ఆధారంగా దర్యాప్తు చేసిన రాజేంద్రనగర్ పోలీసులు, బాలుడికి కారు నడిపేందుకు అనుమతించిన వ్యక్తి టోలిచౌకీ ప్రాంతానికి చెందిన అబ్దుల్ హాదీగా గుర్తించారు. మైనర్ బాలుడితో అత్యంత వేగంగా ప్రయాణించే ఓఆర్ఆర్‌పై కారు నడిపించడం తీవ్ర నిర్లక్ష్యంగా భావించిన పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు. మైనర్‌కు వాహనం అప్పగించడం, రోడ్డు భద్రతా నిబంధనలను ఉల్లంఘించడం తదితర అంశాలపై అబ్దుల్ హాదీపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అనంతరం ఘటనలో ఉపయోగించిన లగ్జరీ కారును సీజ్ చేసి విచారణ కొనసాగిస్తున్నారు. ఇలాంటి చర్యలు మైనర్ల ప్రాణాలతో పాటు ఇతర వాహనదారుల ప్రాణాలకు కూడా ప్రమాదకరమని పోలీసులు హెచ్చరించారు. తల్లిదండ్రులు, వాహన యజమానులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోపై నెటిజన్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, మైనర్లకు వాహనాలు అప్పగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# పేదల జోలికి రావొద్దు.. పేదలకు న్యాయం దక్కే వరకు పోరాడుతా

**మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్**






**కాజీపేట, 19 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

పేద ప్రజలకు అన్యాయం చేసే ఏ ప్రయత్నాన్నైనా తాము సహించబోమని, పేదలకు న్యాయం దక్కే వరకు ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ స్పష్టం చేశారు. కాజీపేట మండల కేంద్రంలోని రైల్వే రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాను ప్రభుత్వ ఉద్యోగి కుమారుడినని, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొనే సమస్యలు తనకు బాగా తెలుసని అన్నారు. కుటుంబ సభ్యుడిగా ఎల్లప్పుడూ వారి వెంటే ఉంటానని హామీ ఇచ్చారు. గతంలో తాను, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి కలిసి రైల్వే రిటైర్డ్ ఉద్యోగులకు స్థలం కేటాయిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు కృషి చేశామని గుర్తు చేశారు. రైల్వే రిటైర్డ్ ఎంప్లాయిస్ కార్యాలయ ఏర్పాటుకు తన వంతు సహకారం అందించానని తెలిపారు. అన్ని సంఘాలు, అసోసియేషన్లు, రిటైర్డ్ ఉద్యోగుల యూనియన్లకు కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేశానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై సమయం, సందర్భాన్ని బట్టి స్పందిస్తానని చెప్పారు. వైఎస్ఆర్ నగర్ ప్రాంత ప్రజల సమస్యలు తనకు పూర్తిగా తెలుసని పేర్కొన్న ఆయన, మీడియా మిత్రుల సమక్షంలో పేదల కోసం పోరాడతానని మరోసారి మాట ఇస్తున్నానన్నారు. పేదలకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గబోనని స్పష్టం చేశారు. భద్రకాళీ ఆలయ మాఢ వీధుల అభివృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి రూ.30 కోట్ల నిధులు తీసుకొచ్చామని తెలిపారు. అయితే భద్రకాళీ ఆలయ మాఢ వీధుల అభివృద్ధి పేరుతో చెరబండ రాజు కాలనీ గుడిసెవాసులను తొలగించాలని తాను ఎప్పుడూ కోరలేదన్నారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే అక్కడి పేదలకు సమీపంలోని ప్రభుత్వ భూమిలో పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ నగర్ గుడిసెవాసుల సమస్యల పరిష్కారానికి మాజీ కార్పొరేటర్ సదానందం విశేష కృషి చేశారని కొనియాడారు. తన 20 ఏళ్ల ప్రజా జీవితంలో ఒక్క గుడిసెను కూడా కూల్చలేదని, పేదల జోలికి ఎవరినీ రానివ్వలేదని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ సామాన్య ప్రజల పక్షాన నిలిచానని చెప్పారు. తాను ఎవరినీ విమర్శించేందుకు రాలేదని, ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ప్రజా క్షేత్రం నుంచి తప్పుకునే వ్యక్తి తాను కాదని, ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే వరకు ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తానన్నారు. కోర్టులను గౌరవిస్తూనే పేదల పక్షాన నిలబడి వారిని కాపాడేందుకు న్యాయపరంగా పోరాడతానని తెలిపారు. తనపై అసత్య ప్రచారాలు, అవినీతి ఆరోపణలు చేస్తున్న వారే ఎన్ఐటీ సమీపంలోని ప్రభుత్వ భూములను కబ్జా చేశారని ఆరోపించారు. కాజీపేటలో తన హయాంలో ఐటీఐ కళాశాల ఏర్పాటు చేశామని, ప్రస్తుతం ఆ కళాశాల పరిస్థితిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధికి తాము ఎప్పుడూ వ్యతిరేకం కాదని, అయితే కొందరి ఆర్థిక ప్రయోజనాల కోసం పేదలకు అన్యాయం చేస్తే సహించబోమన్నారు. పేదల పక్షాన నిలబడి న్యాయపరమైన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి 420 హామీలు, 6 గ్యారంటీలు ఇచ్చిందని, అయితే ఇప్పటివరకు ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్నందుకే తనపై కేసులు పెడుతున్నారని, అయితే కేసులు, పోరాటాలు తనకు కొత్త కాదన్నారు. పేదలు, బాధితుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, గులాబీ శ్రేణులు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు.

# దునియా అంత ఒక వైపు - సమాచార హక్కు చట్టం ఒక వైపు

**సామాన్యుని హక్కులను ఎవరూ హరించలేరు**
**అవినీతి, అక్రమాలు తాత్కాలికమే**
**అధికారుల అసలు రూపాన్ని బయటపెడుతున్న ఆర్‌టీఐ**
**ప్రజా సమాచారాన్ని రహస్యంగా ఉంచడం ప్రజాస్వామ్యానికి ముప్పు**
**కోసరు సమాచారాన్ని వెబ్‌సైట్లలో ఉంచి, అసలు సమాచారాన్ని దాచకూడదు**
**సామాన్యుడి చేతిలో చట్టబద్ధమైన రక్షణ ఆయుధం - సమాచార హక్కు చట్టం**




**హన్మకొండ జై భీమ్ న్యూస్ :**

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉండాలంటే, ప్రజలకు సమాచారం అందుబాటులో ఉండాలి. ఈ లక్ష్యంతోనే 2005లో సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ యాక్ట్, 2005) అమలులోకి వచ్చింది. ఈ చట్టం భారత పౌరుడికి ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని కోరే చట్టబద్ధమైన హక్కును కల్పించింది. ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత పెంచడం, జవాబుదారీతనం తీసుకురావడం, అవినీతిని తగ్గించడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశం. సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత దేశంలో ఎన్నో అవినీతి వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయి. ప్రజలకు న్యాయం జరిగింది. ప్రభుత్వ నిర్ణయాల్లో పారదర్శకత పెరిగింది. అందుకే ఈ చట్టాన్ని కేవలం ఒక దరఖాస్తు విధానంగా కాకుండా, ప్రజాస్వామ్యాన్ని కాపాడే శక్తివంతమైన సాధనంగా చూడాలి. అయితే, చట్టం అమల్లోకి వచ్చి రెండు దశాబ్దాలు పూర్తవుతున్నా, ఇప్పటికీ అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో ఒకే ప్రశ్న వినిపిస్తోంది. “ఆ సమాచారం వెబ్‌సైట్‌లో ఉంది కదా... మళ్లీ సమాచార హక్కు చట్టం ఎందుకు వేశారు?” ఈ ప్రశ్న సహజంగా అనిపించినా, సమాచార హక్కు చట్టం అసలు ఉద్దేశాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదనే భావన కలుగుతుంది. వెబ్‌సైట్‌లో సమాచారం ఉంచడం ఒక ప్రభుత్వ బాధ్యత. కానీ పౌరుడు కోరిన సమాచారాన్ని చట్టం ప్రకారం, అవసరమైతే ధృవీకరించిన ప్రతులతో అందించడం మరో ప్రత్యేక బాధ్యత. ఈ రెండింటినీ ఒకేలా చూడలేం. ప్రతి పౌరుడూ ఉన్నత విద్యావంతుడు కాదు. ప్రతి ఒక్కరికీ ఇంగ్లీష్ భాష తెలియదు. ప్రతి ఒక్కరి వద్ద కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్ లేదా ఇంటర్నెట్ సౌకర్యం ఉండదు. ప్రభుత్వ వెబ్‌సైట్లలో వేలాది జీవోలు, ఉత్తర్వులు, సర్క్యులర్లు, నివేదికలు, ఫైళ్లు ఉంటాయి. వాటిలో ఒక సాధారణ వ్యక్తి తనకు అవసరమైన సమాచారాన్ని వెతకడం చాలా కష్టసాధ్యం. కొన్ని లింకులు పనిచేయవు. కొన్ని పత్రాలు అసంపూర్ణంగా ఉంటాయి. మరికొన్ని నవీకరించబడకపోవచ్చు. అలాంటి పరిస్థితుల్లో సమాచార హక్కు చట్టం ద్వారా నిర్దిష్ట సమాచారాన్ని కోరడం పూర్తిగా చట్టబద్ధమైన హక్కు. ముఖ్యంగా కోర్టు కేసులు, ప్రభుత్వ విచారణలు, ఉద్యోగ నియామకాలు



లేదా ఇతర అధికారిక అవసరాల కోసం ధృవీకరించిన ప్రతులు అవసరమవుతాయి. వెబ్‌సైట్‌లో ఉన్న పి డి ఎఫ్ లు చాలాసార్లు అధికారిక ఆధారాలుగా సరిపోవు. అందువల్ల వెబ్‌సైట్ ఎప్పటికీ సమాచార హక్కు చట్టానికి ప్రత్యామ్నాయం కాదు. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 6(2) ప్రకారం, సమాచారం కోరే వ్యక్తి తాను ఎందుకు సమాచారం అడుగుతున్నాడో చెప్పాల్సిన అవసరం లేదు. చట్టం పౌరుడి ఉద్దేశాన్ని కాదు, అతని హక్కును గుర్తించింది. అలాంటప్పుడు “సమాచార హక్కు చట్టం ఎందుకు వేశారు?” అనే ప్రశ్న కూడా చట్టం ఆత్మకు అనుగుణంగా ఉండదు. అధికారి బాధ్యత సమాచారం ఇవ్వడం లేదా చట్టంలోని మినహాయింపు వర్తిస్తే దానిని స్పష్టంగా తెలియజేయడం. దురదృష్టవశాత్తు, కొన్ని సందర్భాల్లో “వెబ్‌సైట్‌లో చూసుకోండి” అనే ఒక్క సమాధానంతో పౌరులను వెనక్కి పంపిస్తున్నారు. ఏ వెబ్‌సైట్? ఏ పేజీ? ఏ లింక్? ఏ ఉత్తర్వు? అనే వివరాలు ఇవ్వకుండా ప్రజలను వెతకమని చెప్పడం ప్రజా సేవ కాదు. ప్రజలకు సహాయం చేయాల్సిన వ్యవస్థ, ప్రజలనే వెతకమని చెప్పడం సరైన పరిపాలన కాదు. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4 ప్రకారం ప్రభుత్వ శాఖలు వీలైనంత ఎక్కువ సమాచారాన్ని స్వయంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలి. కానీ నేటి పరిస్థితుల్లో అనేక ప్రభుత్వ వెబ్‌సైట్లలో సాధారణ సమాచారం మాత్రమే కనిపిస్తుంది. పరిపాలనా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు స్థితి, ఫైల్ నోటింగ్స్, విధాన నిర్ణయాలకు సంబంధించిన అనేక ముఖ్యమైన రికార్డులు ప్రజలకు సులభంగా అందుబాటులో లేకపోవడం గమనించదగిన విషయం. దీని వల్ల ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ప్రతి అధికారి అటు ప్రభుత్వానికీ, ఇటు ప్రజలకూ జవాబుదారీగా ఉండాలి. అయితే కొన్ని సందర్భాల్లో సమాచారం ఇవ్వాల్సిన బాధ్యతను విస్మరించడం, చట్టబద్ధంగా ఇవ్వాల్సిన సమాచారాన్ని మినహాయింపుల పేరుతో నిరాకరించడం, లేదా రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం కనిపించడం వంటి అంశాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. అందుకే సమాచార హక్కు చట్టం ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని బలోపేతం చేసే అత్యంత ముఖ్యమైన చట్టంగా నిలిచింది. సమాచార హక్కు చట్టం కేవలం సమాచారం పొందే హక్కు మాత్రమే కాదు; ప్రభుత్వ రికార్డుల పరిరక్షణకు, ప్రజా ఆస్తుల రక్షణకు, అవినీతిని అరికట్టడానికి, అధికార దుర్వినియోగాన్ని ప్రశ్నించడానికి సామాన్యుడి చేతిలో ఉన్న శక్తివంతమైన ప్రజాస్వామ్య ఆయుధం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సమాచార హక్కు చట్టం అమలుకు అవసరమైన పరిపాలనా చర్యలకు అప్పటి ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి ప్రభుత్వం సహకరించింది. దాంతో లక్షలాది మంది సామాన్యులు తమ హక్కులను వినియోగించుకునే అవకాశం పొందారు. ఈ చట్టం అనేకమందికి రక్షణ కవచంగా నిలిచింది. సమాచారం ప్రజలది. దానిని పొందే హక్కు కూడా ప్రజలదే. అందుకే ఇకపై ప్రభుత్వ కార్యాలయాల్లో “వెబ్‌సైట్‌లో ఉంది కదా... ఆర్‌టీఐ ఎందుకు?” అనే ప్రశ్నకు బదులుగా, “మీకు కావాల్సిన సమాచారాన్ని చట్టం ప్రకారం అందిస్తాం” అనే సేవాభావం పెరగాలి. అదే సమాచార హక్కు చట్టం యొక్క అసలు స్ఫూర్తి. అదే పారదర్శక పరిపాలనకు, ప్రజల విశ్వాసానికి, బలమైన ప్రజాస్వామ్యానికి నిజమైన పునాది. - సోరుపాక అనిల్ కుమార్, కాకతీయ యూనివర్సిటీ.



# పింగిళి మహిళా కళాశాలలో ముగిసిన ఏఐ, డిజిటల్ లెర్నింగ్ ఇంటర్న్‌షిప్ శిక్షణ






**హన్మకొండ, 19 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్), హనుమకొండలో ఐదవ సెమిస్టర్ విద్యార్థినుల కోసం నిర్వహించిన రెండు రోజుల కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ లెర్నింగ్ ఇంటర్న్‌షిప్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో విద్యార్థినులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహనతో పాటు ప్రాయోగిక శిక్షణ అందించారు. శిక్షణ రెండవ రోజు భాగంగా విద్యార్థినులకు హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ నిర్వహించి, కృత్రిమ మేధస్సు ఆధారిత సాధనాలు, డిజిటల్ లెర్నింగ్ విధానాల వినియోగంపై ప్రత్యక్ష అనుభవాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ, కళాశాల విద్యా కమిషనరేట్ ఆదేశాల మేరకు చేపట్టిన "అన్న-అక్క మెంటార్‌షిప్" కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో డిజిటల్ నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ప్రస్తుతం కృత్రిమ మేధస్సు, డిజిటల్ లెర్నింగ్ వంటి సాంకేతికతలు విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే కీలక సాధనాలుగా మారాయని, విద్యార్థినులు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా కొత్త అవకాశాలను సృష్టించే స్థాయికి ఎదగాలని సూచించారు. రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకురాలు అశ్విని మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు, డిజిటల్ లెర్నింగ్, ఏఐ ఆధారిత బోధనా సాధనాలు, డిజిటల్ కంటెంట్ తయారీ, ప్రెజెంటేషన్ నైపుణ్యాలు, ఆధునిక డిజిటల్ టూల్స్ వినియోగంపై విద్యార్థినులకు సమగ్ర ప్రాయోగిక శిక్షణ అందించినట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధ్యాపకులు, విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డిజిటల్ టెక్నాలజీలపై పట్టు సాధించడం అత్యవసరమని పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు మాట్లాడుతూ, ఈ ఇంటర్న్‌షిప్ విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, భవిష్యత్ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతుందని తెలిపారు. జూలై 1వ తేదీ నుంచి ఈ శిక్షణ పొందిన ఐదవ సెమిస్టర్ విద్యార్థినులు "అన్న-అక్క మెంటార్‌షిప్" కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తరగతులు నిర్వహించి, కృత్రిమ మేధస్సు, డిజిటల్ లెర్నింగ్, డిజిటల్ నైపుణ్యాలు, భవిష్యత్ సాంకేతికతలపై అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని నోడల్ అధికారులుగా డా. బి. మాధవి, డా. స్వర్ణలత, డా. పి. రాజిరెడ్డి సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందం, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించి నాణ్యమైన విద్య విస్తరణకు తమ వంతు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని విద్యార్థినులు తెలిపారు. ముగింపు కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అశ్వినిని నిర్వాహకులు శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.

## ఆర్థిక సాధికారతకు శిక్షణలే బలమైన పునాది: కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి







**హన్మకొండ జిల్లా/హసన్ పర్తి, 19 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని మహిళలు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు (సీఆర్పీలు) తమ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవడంతో పాటు సమాజ అభివృద్ధికి తోడ్పడాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. శుక్రవారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్‌లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఎస్‌బీఐ-ఆర్‌సెటీ)లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన 64 మంది కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించి శిక్షణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణలో బోధిస్తున్న అంశాలు, కార్యక్రమ లక్ష్యాలు, అమలు విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల సభ్యులకు డిజిటల్ లావాదేవీలు, నగదు రహిత చెల్లింపులు, సైబర్ నేరాల నివారణ, బ్యాంకింగ్ సేవల వినియోగం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బీమా పథకాలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నట్లు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, ఎస్‌బీఐ-ఆర్‌సెటీ ఇన్‌చార్జి డైరెక్టర్ మహేందర్ వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న విషయాలను గ్రామ స్థాయిలో మహిళా సంఘాల సభ్యులకు చేరవేసి ఆర్థిక అక్షరాస్యతను విస్తరించడంలో సీఆర్పీలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఆర్థిక అవగాహన పెరగడం ద్వారా కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు పొదుపు, పెట్టుబడులు, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. అనంతరం సంస్థలో కుట్టు, బ్యూటీ పార్లర్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను స్వయం ఉపాధి అవకాశాలుగా మలుచుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని ప్రోత్సహించారు. తదుపరి సంస్కృతి విహార్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన్ పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ మేన శ్రీను, తహసీల్దార్ పూజారి కిరణ్ కుమార్, డీఈ శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్యాన్సర్ పోర్టల్‌లో నమోదు తప్పనిసరి.. నిర్లక్ష్యం చేస్తే చర్యలు

ఆసుపత్రులు, దయాగ్నొస్టిక్ సెంటర్లకు డీఎంహెచ్‌ఓ డా. ఎస్.డి. రాంకుమార్ హెచ్చరిక



**హన్మకొండ , 19 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వం క్యాన్సర్‌ను నోటిఫైయబుల్ వ్యాధుల జాబితాలో చేర్చిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రైవేట్ క్లినిక్‌లు, డయాగ్నొస్టిక్ సెంటర్లు, ఆసుపత్రులు తప్పనిసరిగా తెలంగాణ క్యాన్సర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌ఓ) డాక్టర్ ఎస్.డి. రాంకుమార్ ఆదేశించారు. తమ వద్ద గుర్తించిన, చికిత్స అందిస్తున్న లేదా ఓపీకి వచ్చిన ప్రతి క్యాన్సర్ కేసు వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం డీఎంహెచ్‌ఓ డాక్టర్ రాంకుమార్ హనుమకొండలోని రెనోవా బన్ను క్యాన్సర్ హాస్పిటల్, అజర హాస్పిటల్, విజయ డయాగ్నొస్టిక్ సెంటర్, రాడార్ డయాగ్నొస్టిక్ సెంటర్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ క్యాన్సర్ పోర్టల్‌లో సంబంధిత సంస్థలు నమోదు చేస్తున్న వివరాలను స్వయంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం నాన్ కమ్యూనికేబుల్ వ్యాధుల్లో క్యాన్సర్ కేసులు, మరణాలు పెరుగుతున్న నేపథ్యంలో వ్యాధి తీవ్రత, ప్రమాద కారకాలు, ప్రభావిత ప్రాంతాలను గుర్తించి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు తెలంగాణ క్యాన్సర్ పోర్టల్‌ను ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిందన్నారు. అందువల్ల ప్రతి క్లినిక్, ఆసుపత్రి తమ వద్ద నిర్ధారణ అయిన, చికిత్స పొందుతున్న, ఓపీకి వచ్చిన అన్ని రకాల క్యాన్సర్ కేసుల వివరాలను సకాలంలో నమోదు చేయాలని సూచించారు. ల్యాబొరేటరీలు, డయాగ్నొస్టిక్ సెంటర్లు నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, వ్యాధి నిర్ధారణ, రిపోర్టింగ్‌లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని హెచ్చరించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రాపిడ్ డయాగ్నొస్టిక్ టెస్టుల్లో పాజిటివ్ వచ్చిన ప్రతి కేసును డెంగ్యూ కేసుగా నిర్ధారించి ప్రజల్లో ఆందోళన సృష్టించవద్దన్నారు. తప్పుడు నివేదికలు అందించే డయాగ్నొస్టిక్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుని అవసరమైతే సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం ప్రైవేట్ క్లినిక్‌లు, ఆసుపత్రుల అడ్మినిస్ట్రేటర్లతో జూమ్ సమావేశం నిర్వహించి తెలంగాణ క్యాన్సర్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ తనిఖీల్లో అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ టి. మదన్మోహన్‌రావు, ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, డీపీఓ రుక్ముద్దీన్, సంబంధిత ఆసుపత్రుల వైద్యులు పాల్గొన్నారు.



## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశం






**వరంగల్, 19 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ా×=) కార్యక్రమాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం అమలుపై శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో మరోసారి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. బూత్ లెవల్ ఆఫీసర్లు (బిఎల్‌ఓలు), బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఎలు) కోసం నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను రేపటిలోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) గణేష్, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, వరంగల్ ఆర్డీవో పని కుమార్, వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్, వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్, ఎన్నికల శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికల జాబితాలే పునాది అని, ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు.

## ఇంద్రకీలాద్రిపై భక్తులకు మెరుగైన సేవలు

విజయవాడ,జూన్19(జై భీమ్ న్యూస్): దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన డిజిటల్ సేవలు అందించడమే లక్ష్యమని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శీనా నాయక్ స్పష్టం చేశారు. శుక్రవారం ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంతోపాటు పరిసర ప్రాంతాల్లో ఈవో శీనా నాయక్ విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యాలు, శానిటేషన్, భద్రతపై అధికారులతోపాటు సిబ్బందికి ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. దుర్గా ఘాట్‌లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారికి స్పష్టం చేశారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు గదులు ఏర్పాటు చేయాలని సూచించారు. దుర్గా ఘాట్‌లో 'మన మిత్ర' వాట్సాప్ టికెటింగ్ సేవలను ఈ సందర్భంగా దేవస్థానం ఈవో పరిశీలించారు. కేశఖండనశాలలో సిబ్బంది హాజరు, ఫిర్యాదుల రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. అలాగే ఆలయంలో అందుతున్న సేవలపై అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులతో మాట్లాడారు. ఎస్‌బీఐ విరాళంగా ఇచ్చిన సిమెంట్ కుర్చీలపై భక్తుల హర్షం వ్యక్తం చేశారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి

ఇఎస్ఐ అమలు చేసి కార్మికుల సంక్షేమాన్ని కాపాడాలి

వేతనాల పెంపుదల కోసం పోరాటాలకు సిద్ధం కావాలి: ఏఐటీయూసీ

**రామగుండం, జూన్ 19 (జై భీమ్ న్యూస్)**



సింగరేణి సంస్థ పరిధిలో పనిచేస్తున్న అన్ని వర్గాల కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలని, ఇఎస్ఐ సౌకర్యాన్ని వెంటనే అమలు చేయాలని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రామగుండం నగర సమితి డిమాండ్ చేసింది. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే దశలవారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించింది. శుక్రవారం ఏఐటీయూసీ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో రామగుండం ఏరియా-1 పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డికి వివిధ కార్మిక సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు తక్కువ వేతనాలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాల సవరణ జరగకపోవడం వల్ల కార్మిక కుటుంబాలు జీవనోపాధి సమస్యలను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన వేతన విధానం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం చేసే విధంగా ఉందని విమర్శించారు. కోల్ ఇండియాలో అమలవుతున్న వేతనాలతో పోలిస్తే సింగరేణిలో అమలవుతున్న వేతనాల్లో భారీ వ్యత్యాసం ఉందని, కాంట్రాక్ట్ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని అన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు వారు నిర్వహిస్తున్న పనుల స్వభావాన్ని బట్టి స్కిల్డ్, సెమీ స్కిల్డ్, హైలీ స్కిల్డ్ కేటగిరీల ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇఎస్ఐ సౌకర్యాన్ని వెంటనే అమలు చేసి కార్మికులకు మెరుగైన వైద్య భద్రత కల్పించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికుల సిఎంపీఎఫ్ ఖాతాలను ఎప్పటికప్పుడు నవీకరించి, ప్రతి నెలా చందాలను సకాలంలో జమ చేయాలని, జీతభత్యాల వివరాలు మరియు పీఎఫ్ స్లిప్పులను కార్మికులకు అందజేయాలని యాజమాన్యాన్ని కోరారు. వేతనాల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల మొదటి వారంలో జీతాలు చెల్లించని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చి వారి లైసెన్సులను రద్దు చేయాలని, కార్మికుల హక్కులను పరిరక్షించాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనలు చేపట్టి జీఎం కార్యాలయాన్ని దిగ్బంధనం చేస్తామని ఏఐటీయూసీ నాయకులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్ హెచ్చరించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు..

**ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: సీపీ సన్‌ప్రీత్ సింగ్**
**సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ కింద ఉత్తర్వులు జారీ**
**పరీక్షా కేంద్రాల 500 మీటర్ల పరిధిలో గుమికూడడం, ర్యాలీలు, ధర్నాలపై నిషేధం**

**వరంగల్, 19 జూన్ 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**



ఆదివారం నిర్వహించనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్-2026)ను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ప్రకటించారు. ఈ నెల 21న జరిగే నీట్ పరీక్ష నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేసిన పోలీసు శాఖ, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ (భారతీయ నాగరిక సురక్షా సంహిత) కింద నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని తెలిపింది. ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 500 మీటర్ల పరిధిలో ప్రజలు గుంపులుగా గుమికూడడం, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధించబడింది. పరీక్షల ప్రశాంత నిర్వహణకు భంగం కలిగించే ఎలాంటి కార్యకలాపాలను అనుమతించబోమని పోలీసులు స్పష్టం చేశారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్, ఫోటోకాపీ కేంద్రాలను పరీక్ష సమయాల్లో మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. పరీక్షల గోప్యతను కాపాడడంతో పాటు అక్రమాలకు తావు లేకుండా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడం, అవాంఛనీయ సంఘటనలను నివారించడం, ట్రాఫిక్ మరియు భద్రతా ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించడం కోసం ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ వెల్లడించారు. ఈ నిషేధాజ్ఞలు ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులు మరియు ప్రజలు పోలీసు శాఖ సూచనలను పాటించి పరీక్షల సజావు నిర్వహణకు సహకరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ విజ్ఞప్తి చేశారు.

# నీట్ రీ-ఎగ్జామ్ అభ్యర్థులకు టీజీఎస్ ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం

**పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు ప్రత్యేక సౌకర్యం - వీసీ అండ్ ఎండీ నాగిరెడ్డి**

**హైద్రాబాద్, 19 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**



ఈ నెల 21న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న నీట్ రీ-ఎగ్జామ్‌కు హాజరయ్యే అభ్యర్థులకు టీజీఎస్ ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నట్లు సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్‌ను చూపించి ఇంటి నుంచి పరీక్షా కేంద్రానికి, తిరిగి ఇంటికి ఉచితంగా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. ఈ సౌకర్యం ఏసీ బస్సులు మినహా టీజీఎస్ ఆర్టీసీకి చెందిన అన్ని బస్సుల్లో అందుబాటులో ఉంటుందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 73 వేల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్న నేపథ్యంలో, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల మార్గాల్లో తగిన సంఖ్యలో బస్సులను నడపాలని అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. జూన్ 21వ తేదీ తొలి సర్వీసు నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు ఈ ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ప్రయాణ సమయంలో ఏవైనా సమస్యలు ఎదురైతే టీజీఎస్ ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-2345 0033, 6815 3333లను సంప్రదించాలని సూచించారు. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ముందస్తు ప్రణాళికతో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అభ్యర్థులకు సూచించిన నాగిరెడ్డి, నీట్ రీ-ఎగ్జామ్‌కు హాజరవుతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# గండిపేట భూకబ్జా కేసు

**షరతులతో బ్రహ్మానాయుడికి బెయిల్**

**హైదరాబాద్,జూన్19(జై భీమ్ న్యూస్):**

గండిపేట భూకబ్జా కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడికి బెయిల్ మంజూరు అయ్యింది. ఆయనకు రంగారెడ్డి కోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. ప్రతి 15 రోజులకు ఒకసారి నార్సింగ్ పోలీస్ స్టేషన్‌లో వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసింది. రూ.20 వేల చొప్పున రెండు ష్యూరిటీలు సమర్పించాలని రంగారెడ్డి న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసులో సాక్షులను, విచారణను ప్రభావితం చేసే విధంగా ప్రవర్తించవద్దని షరతుల్లో పేర్కొంది. ఫేక్ జీవో కేసులో ఇప్పటికే ఈవోడబ్ల్యూ పోలీసులు మూడు రోజుల పాటు బొల్లా బ్రహ్మానాయుడిని కస్టడీలోకి తీసుకుని విచారించారు. కస్టడీ ముగిసిన తర్వాత ఆయనను జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ బొల్లా బ్రహ్మానాయుడు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వాదనలు ముగిసిన అనంతరం మాజీ ఎమ్మెల్యేకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే, కస్టడీలో మాజీ ఎమ్మెల్యే సరైన సమాధానాలు చెప్పలేదని, ఏ ప్రశ్నలు అడిగా తనకు తెలీదని మాత్రమే చెప్పారని, తాము ఆశించిన స్థాయిలో విచారణకు సహకరించలేదంటూ న్యాయస్థానం దృష్టికి పోలీసులు తీసుకెళ్లారు. కస్టడీ పూర్తి అయినందుకు బెయిల్ పొందేందుకు అర్హుడే అంటూ బొల్లా బ్రహ్మానాయుడు తరఫు న్యాయవాదులు వాదించారు. దీంతో మాజీ ఎమ్మెల్యేకు రంగారెడ్డి జిల్లా కోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది.

# చెరువుల ఆక్రమణలకు చెక్





**హాసన్‌పర్తిలో రెవెన్యూ శాఖ సంచలన చర్య**
**చెన్నెంగి చెరువులో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం**
**30 గుంటల చెరువు భూమిలో నిర్మించిన ప్రహరీ గోడల కూల్చివేత**
**ట్రాక్టర్లతో కూల్చివేసిన రెవెన్యూ సిబ్బంది..**
**ఆక్రమణదారులకు గట్టి హెచ్చరిక**

**హన్మకొండ జిల్లా/హాసన్‌పర్తి, 19 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ భూములు, చెరువులు, జలవనరుల ఆక్రమణలపై హాసన్‌పర్తి రెవెన్యూ శాఖ ఉక్కుపాదం మోపింది. మండల శివారులోని చెన్నెంగి చెరువు సర్వే నంబర్ 207 పరిధిలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను గుర్తించిన అధికారులు శుక్రవారం భారీ ఎత్తున కూల్చివేత చర్యలు చేపట్టారు. చెరువు భూమిని ఆక్రమించి నిర్మించిన ప్రహరీ గోడలను ట్రాక్టర్ల సహాయంతో నేలమట్టం చేశారు. స్థానికంగా అందిన ఫిర్యాదులు, భూ రికార్డుల పరిశీలన అనంతరం రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. సుమారు 30 గుంటల చెరువు భూమిలో అక్రమంగా ప్లాట్ల రూపంలో అభివృద్ధి పనులు చేపట్టి ప్రహరీ గోడలు నిర్మించినట్లు గుర్తించారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన అధికారులు ఆక్రమణను అడ్డుకుని నిర్మాణాలను తొలగించారు. హాసన్‌పర్తి మండల తహసీల్దార్ పూజారి కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఫాజిల్, జీపీఓ ప్రవీణ్ ఆధ్వర్యంలో సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని కూల్చివేత కార్యక్రమాన్ని నిర్వహించారు. చెరువు భూమి చుట్టూ నిర్మించిన సిమెంట్ ప్రహరీ గోడలను యంత్రాల సహాయంతో కూల్చివేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల చెరువులు, కుంటలు, వాగులపై ఆక్రమణలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం జలవనరుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో చెన్నెంగి చెరువులో జరిగిన ఆక్రమణపై అధికారులు సత్వర స్పందనతో చర్యలు చేపట్టడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, వాగులు వంటి ప్రజా ఆస్తులపై ఎలాంటి ఆక్రమణలను సహించబోమని స్పష్టం చేశారు. చెరువుల ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్) పరిధిలో నిర్మాణాలు చేపట్టడం చట్టవిరుద్ధమని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న తరుణంలో చెరువుల పరిరక్షణ అత్యంత కీలకమని అధికారులు పేర్కొన్నారు. చెరువు భూములపై అక్రమ నిర్మాణాలు కొనసాగితే నీటి నిల్వ సామర్థ్యం దెబ్బతినడంతో పాటు వరద ముప్పు పెరిగే ప్రమాదం ఉందన్నారు. అందుకే చెరువులు, కుంటల పరిధిలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని సూచించారు. ప్రజలు ప్రభుత్వ భూములు, చెరువులు, జలవనరులపై జరుగుతున్న ఆక్రమణల సమాచారాన్ని వెంటనే రెవెన్యూ శాఖ దృష్టికి తీసుకురావాలని అధికారులు కోరారు. మండల వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని, ఆక్రమణదారులపై రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చెన్నెంగి చెరువులో చేపట్టిన ఈ కూల్చివేత చర్యతో ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని ప్రయత్నించే వారికి రెవెన్యూ శాఖ గట్టి హెచ్చరిక పంపినట్లైంది.



# ఖరీఫ్ సీజన్‌లో రైతులకు యూరియా పంపిణీపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి






**రైతులకు ఎరువుల కొరత రాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**
**ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలి.. పంట మార్పిడిపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి**

**వరంగల్, 19 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

వానాకాలం సాగు సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, యూరియా పంపిణీని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ, సహకార శాఖ, రెవెన్యూ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, మార్క్‌ఫెడ్ అధికారులు, ఎరువుల డీలర్లు, క్షేత్రస్థాయి సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు మారే అవకాశం ఉన్నందున రైతులు సంప్రదాయ పంటలతో పాటు తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా కందులు, జొన్నలు, పెసర్లు, మినుములు వంటి పంటల సాగును ప్రోత్సహించేందుకు వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పంట మార్పిడి విధానం వల్ల నేల సారవంతత పెరగడంతో పాటు రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని పేర్కొన్న కలెక్టర్, రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేసే అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గ్రామంలో రైతు సమావేశాలు నిర్వహించి మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను వివరించాలని చెప్పారు. జిల్లాలోని అన్ని మండలాల్లో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనపు యూరియా పంపిణీ కేంద్రాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలకు సమీపంలోనే పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా రైతులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా చూడాలని మండల వ్యవసాయ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లకు సూచించారు. ఫర్టిలైజర్ డీలర్ల కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ, క్యూలైన్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వాలంటీర్ల సేవలను వినియోగించి ఎరువుల పంపిణీని సజావుగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ఎరువుల డీలర్లతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, వారు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలు, సరఫరా ఇబ్బందులు, సాంకేతిక సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా యూరియా సరఫరా జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని మార్క్‌ఫెడ్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఎరువుల బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలను కఠినంగా అరికట్టాలని కలెక్టర్ హెచ్చరించారు. ఇందుకోసం ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా ప్రతి రోజు పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల పంపిణీ, విత్తనాల సరఫరా, పంటల సాగు అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, మండలాల స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులు, ఎరువుల డీలర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

**స్కూల్ పిల్ల భద్రతపై యాజమాన్యాలదే బాధ్యత**
**స్కూల్ యాజమాన్యాలతో భేటీఓ సిపి సజ్జన్నార్**

**హైదరాబాద్,జూన్19(జై భీమ్ న్యూస్) :**

మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రత'పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిటీ పరిధిలో 3500లకు పైగా స్కూల్స్ ఉన్నాయని, వీటిలో 12 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. సేఫ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని సూచించారు. విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదని.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యమని సీపీ స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూల్‌కు ఏ విధంగా వస్తున్నారనే దానిపై స్కూల్ యాజమాన్యం వద్ద పూర్తి రూట్‌మ్యాప్ ఉండాలన్నారు. పిల్లలు పాఠశాలకు వస్తున్నారంటే.. ఏం జరిగినా స్కూల్ యాజమాన్యానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు. స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్స్‌పై నిఘా ఉంచాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ వాలంటీర్లు, మార్షల్స్‌ను విద్యాసంస్థలు నియమించుకోవాలని అన్నారు. పిల్లలు తెలిసీ తెలియక నేరాల్లో ఇన్వాల్వ్ అవుతున్నారని.. పిల్లలపై టీచర్స్, పేరెంట్స్ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. స్కూల్ పరిసరాల్లో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని... అలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 45 మంది విద్యార్థులు యాక్సిడెంట్లో చనిపోతున్నారని, యాక్సిడెంట్లు మర్డర్ల కంటే ప్రమాదకరమన్నారు. అందుకే స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సీపీ సజ్జనార్ వెల్లడించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem

జనరల్ న్యూస్



# సేవామూర్తి అస్తమయం

**దేహదానంతో చిరంజీవిగా నిలిచిన లక్ష్మీనారాయణ**
**ఉపాధ్యాయుడిగా వేలాది మందికి జ్ఞానదీపం...**
**వృద్ధాశ్రమ స్థాపకుడిగా మానవసేవ**
**మరణానంతరం కూడా వైద్య విద్యార్థుల కోసం భౌతిక కాయం దానం**

**వరంగల్, 19 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

జీవితమంతా విద్యా సేవలు, సామాజిక సేవలతో గడిపి, మరణానంతరం కూడా తన భౌతిక కాయాన్ని వైద్య విద్యార్థుల అధ్యయనం కోసం దానం చేస్తూ మానవతకు మహోన్నత సందేశాన్ని అందించిన విశ్రాంత ఉపాధ్యాయుడు, సమాజ సేవకుడు, వృద్ధాశ్రమ వ్యవస్థాపకుడు కె.కె. ఎలగందుల లక్ష్మీనారాయణ (88) శుక్రవారం ఉదయం కన్నుమూశారు. ఆయన మృతి వార్తతో విద్యా, సామాజిక, సేవా రంగాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. 1937 నవంబర్ 10న జన్మించిన లక్ష్మీనారాయణ ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా సమాజ నిర్మాణానికి సాధనంగా భావించారు. దశాబ్దాల పాటు ఉపాధ్యాయుడిగా సేవలందిస్తూ వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు. విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను బోధిస్తూ ఎందరో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారు. పదవీ విరమణ అనంతరం కూడా విశ్రాంతి తీసుకోకుండా ప్రజాసేవలో నిమగ్నమయ్యారు. వృద్ధుల సంక్షేమం కోసం వృద్ధాశ్రమాన్ని స్థాపించి, అనాథలు, నిరాశ్రయులు, ఆదరణ కోల్పోయిన వృద్ధులకు ఆశ్రయం కల్పించారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన సేవా భావం సమాజంలో ప్రత్యేక గౌరవాన్ని సంపాదించింది. జీవించి ఉన్నంత కాలం మానవ సేవకు అంకితమైన లక్ష్మీనారాయణ మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడే నిర్ణయం తీసుకోవడం విశేషం. తన భౌతిక కాయాన్ని వైద్య విద్యార్థుల అధ్యయనం, పరిశోధనల కోసం దానం చేయాలని ముందుగానే సంకల్పించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఆయన కోరిక మేరకు మృతదేహాన్ని వైద్య కళాశాలకు అందజేయనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన జీవితం మొత్తం "సేవే పరమో ధర్మః" అనే సందేశానికి ప్రతిరూపంగా నిలిచిందని పలువురు విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు కొనియాడారు. ఉపాధ్యాయుడిగా, సేవామూర్తిగా, మానవతావాదిగా ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఆయన భౌతికకాయానికి శిష్యులు, ఉపాధ్యాయులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. భాదాతప్త కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఎలగందుల లక్ష్మీనారాయణ మరణంతో విద్యా రంగం ఓ ఆదర్శ గురువును, సమాజం ఓ నిస్వార్థ సేవకుడిని కోల్పోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. జీవితం మొత్తం సేవకు అంకితం చేసి, మరణానంతరం కూడా తన దేహాన్ని సమాజ హితానికి అంకితం చేసిన ఆయన సేవా గాథ భావితరాలకు స్ఫూర్తిగా నిలవనుంది.



# కేజీబీవీలు, మోడల్ స్కూళ్లకు టెండర్ల ఆహ్వానం

**కూరగాయలు, పండ్లు, చికెన్, మటన్ సరఫరాలకు దరఖాస్తులు కోరిన విద్యాశాఖ**
**జూన్ 30న టెండర్ల తెరవడం : జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్**

**హన్మకొండ, 19 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**



2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి హనుమకొండ జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీలు), మోడల్ స్కూళ్లు, అనుబంధ రెసిడెన్షియల్ పాఠశాలలకు అవసరమైన కూరగాయలు, పండ్లు, చికెన్, మటన్ సరఫరా కోసం సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ తెలిపారు. జిల్లాలోని 9 కేజీబీవీలు, 3 మోడల్ స్కూళ్లు, ఒక అనుబంధ రెసిడెన్షియల్ పాఠశాలకు సరుకుల సరఫరా చేసేందుకు అర్హత కలిగిన సరఫరాదారుల నుంచి టెండర్లు స్వీకరించనున్నట్లు ఆయన వెల్లడించారు. టెండర్ దరఖాస్తులను హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో పొందవచ్చని తెలిపారు. దరఖాస్తు ఫీజుగా రూ.1,000 నిర్ణయించినట్లు పేర్కొన్నారు. కూరగాయల సరఫరాకు రూ.20 వేల, పండ్ల సరఫరాకు రూ.10 వేల, చికెన్ ఒ మటన్ సరఫరాకు రూ.20 వేల చొప్పున ధరావత్తు (ఈఎండీ) చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. టెండర్ ఫారాలు జూన్ 20 నుంచి 28 వరకు కార్యాలయ పనిదినాల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆసక్తి గల సరఫరాదారులు నిర్ణీత గడువులోపు దరఖాస్తులను పూర్తి చేసి సమర్పించాలని సూచించారు. అందిన టెండర్లను జూన్ 30న ఉదయం 11 గంటలకు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెరవనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా టెండర్ల ప్రక్రియ నిర్వహించబడుతుందని, అర్హులైన సరఫరాదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ కోరారు.

# హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం





**మణికొండ మల్కం చెరువు సమీపంలో కొత్త ఆఫీస్**
**జెండా ఎగురేసి ప్రారంభించిన జనసేనాని పవన్ కళ్యాణ్**

**హైదరాబాద్,జూన్19(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం అయ్యింది. పార్టీ అధినేత, ఏపి డిప్యూటీ సిఎం÷- పవన్ కళ్యాణ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. హైదరాబాద్‌లోని మణికొండ మల్కం చెరువు సమీపంలో నూతనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయం శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన జెండాను ఆవిష్కరించి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి నమస్కరించి, రాష్ట్ర నాయకులతో ముచ్చటించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఉఊఊఅ) ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగుతుందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఒంటరిగానైనా సరే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, క్షేత్రస్థాయిలో పార్టీకి బలం పెంచేందుకు త్వరలోనే తానే స్వయంగా తెలంగాణవ్యాప్తంగా పర్యటిస్తానని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలోనే గ్రేటర్ ఎన్నికలను ఒక సవాల్‌గా తీసుకుని క్యాడర్‌ను సమాయత్తం చేసేందుకు ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా మారిన జనసేన పార్టీ.. తెలంగాణపై తన రాజకీయ దృష్టిని కేంద్రీకరించింది. రాష్ట్రంలో పార్టీ విస్తరణ, సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా సరికొత్త వ్యూహాలతో దూకుడు పెంచింది. హైదరాబాద్‌లో ఇప్పటికే జనసేన పార్టీకి కార్యాలయం ఉన్నప్పటికీ.. తెలంగాణలో పార్టీ ఉనికిని మరింత బలంగా చాటేందుకు ఈ కొత్త ఆఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో పార్టీ చేరికలను ప్రోత్సహించేందుకు వీలుగా త్వరలోనే ఒక ప్రత్యేక 'జాయినింగ్స్ కమిటీ'ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యాలయం కేంద్రంగానే తెలంగాణలో సంస్థాగత నిర్మాణం, కమిటీల ఏర్పాటు, ఇతర రాజకీయ వ్యూహాలపై జనసేన నాయకత్వం దృష్టి సారించనుంది. ఇటీవలి కాలంలో పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టడం, ఢిల్లీ వేదికగా జరిగిన 'సేన ప్రస్థానం' కార్యక్రమంలో తెలంగాణ రాజకీయాల గురించి ప్రస్తావించడం, అలాగే హనుమకొండలో తన అభిమాని నిరంజన్‌ను కలవడం వంటి వరుస పరిణామాలు జనసైనికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన విజయ ఉత్సాహంతో తెలంగాణలోనూ జనసేనను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టాలని పవన్ భావిస్తున్నారు. ఈ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంతో తెలంగాణ రాజకీయాల్లో జనసేన తన తదుపరి పొలిటికల్ రోడ్ మ్యాప్‌ను ఎలా సిద్ధం చేసుకోబోతోందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# అట్టహాసంగా యంగ్ ఇండియా వెల్‌కమ్ కిట్ల పంపిణీ

**విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించిన గవర్నర్**
**వివిధ ప్రాంతాల నుంచి 15వేలమంది విద్యార్థుల హాజరు**
**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**హైదరాబాద్,జూన్19(జై భీమ్ న్యూస్):**

ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా వెల్కమ్ కిట్స్ పంపిణీ, డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడంతో పాటు కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రూ.50.73కోట్లతో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అందులో రూ.36.65కోట్లతో వివిధ జిల్లాల్లో మినీ స్టేడియాల నిర్మాణం, క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. రూ.14.08కోట్లతో గచ్చిబౌలి, ఎల్బీ స్టేడియాల్లో బాలబాలికల క్రీడా శిక్షణకు వివిధ అకాడమీలను రేవంత్ ప్రారంభించారు. రూ.10కోట్లతో రంగారెడ్డి జిల్లా కొండుర్గ్‌లో మినీ స్టేడియం నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.10కోట్లతో సంగారెడ్డిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియం ఆధునికీకరణకు కొబ్బరికాయ కొట్టారు. అలాగే రూ.4కోట్లతో నారాయణపేట్ జిల్లా నర్వలో మినీ స్టేడియం నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.4కోట్లతో వనపర్తి జిల్లా ఆత్మకూర్‌లో మల్టీ పర్పస్ స్టేడియం, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో కోర్టుల నిర్మాణం, క్రికెట్ గ్రౌండ్, వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. అలాగే రూ.3.50కోట్లతో కామారెడ్డి జిల్లా గాంధారి, రూ.2.65కోట్లతో మెదక్ జిల్లా నర్సాపూర్‌లో మినీ స్టేడియాలకు భూమిపూజ చేశారు. రూ.2.50కోట్లతో నారాయణపేట్ జిల్లా మక్తల్ మండలం ఉట్కూరులో వాలీబాల్, కబడ్డీ కోర్టుల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టారు సీఎం రేవంత్. రూ.5.70 కోట్లతో బాలికల కోసం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఈఎతం తెలంగాణ టాలెంట్ అకాడమీ ప్రారంభం చేశారు. రూ.5.70 కోట్లతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఈఎతం తెలంగాణ టాలెంట్ అకాడమీ ప్రారంభించారు. రూ.35.95 లక్షలతో బాలికల కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్ అకాడమీ ప్రారంభం అయ్యింది. రూ.35.94 లక్షలతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్ అకాడమీ ప్రారంభం చేశారు. రూ.44.50 లక్షలతో బాలికల కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన హాకీ అకాడమీ ప్రారంభం చేశారు. రూ.44.50 లక్షలతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన హాకీ అకాడమీ ప్రారంభం అయ్యింది. రూ.58.50 లక్షలతో బాలుర కోసం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఫుట్ బాల్ అకాడమీ ప్రారంభం చేశారు. రూ.49 లక్షలతో బాలుర కోసం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన హ్యాండ్ బాల్ అకాడమీ ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. మరోవైపు గురుకుల విద్యార్థులకు 22 రకాల వస్తువులు, హాస్టల్ విద్యార్థులకు 10, డే స్కాలర్లకు 7 రకాల విద్యా సామగ్రితో కిట్లను అందించారు. ఈ కార్యక్రమానికి సుమారు 15వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ చారిత్రాత్మక వేడుకకు రాష్ట్రంలోని ప్రభుత్వ బడులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు), ప్రభుత్వ గురుకులాలు, విద్యా వసతి గృహాల నుంచి దాదాపు 15 వేల మంది విద్యార్థులు తరలివచ్చారు. విద్యార్థులు చదువుకునే విద్యాసంస్థల రకాన్ని బట్టి వారి అవసరాలకు తగినట్లుగా ఈ కిట్లను ప్రభుత్వం ప్రత్యేకంగా డిజైన్ చేసింది.


# మూసీ రివర్‌ఫ్రంట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**అనుమతులు ఇస్తూ రక్షణ శాఖ ఉత్తర్వులు జారీ**
**రూ.533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల డిఫెన్స్ భూమి అప్పగింత**
**అనుమతులపై సిఎం రేవంత్ రెడ్డి హర్షం**
**కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు కృతజ్ఞతలు**

**హైదరాబాద్,జూన్19(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి కీలక ముందడుగు పడింది. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ అమలుకు కేంద్రం నుంచి అధికారిక అనుమతి లభించింది. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బాపూఘాట్‌ను 'గాంధీ సరోవర్'గా అభివృద్ధి చేయడానికి వర్కింగ్ పర్మిషన్‌ను మంజూరు చేసింది. రూ.533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల డిఫెన్స్ భూమి వినియోగానికి అనుమతిచ్చింది. ఆర్టిలరీ సెంటర్ గోల్కొండ పరిధిలోని భూమిలో అభివృద్ధి పనులకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్‌కు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ నుండి కీలక అనుమతులు లభించాయి. హైదరాబాద్‌లోని బాపు ఘాట్ వద్ద నిర్మించతలపెట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పనులకు రక్షణ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ కీలకమైన క్లియరెన్స్ లభించడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో సహకరించి, అనుమతులు మంజూరు చేసినందుకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర రక్షణ శాఖ , ఇండియన్ ఆర్మీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మూసీ నది పునరుజ్జీవనం , రివర్‌ఫ్రంట్ అభివృద్ధి విజన్‌లో గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు అనుమతులు రావడం ఒక కీలక మైలురాయి అని అభివర్ణించారు. బాపు ఘాట్ పరిసర ప్రాంతాలలో ఈ ప్రాజెక్ట్ పనులు ప్రారంభం కావడం వల్ల మూసీ పరివాహక ప్రాంత రూపురేఖలు మారిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మూసీ నది పరివాహక ప్రాంతాన్ని కేవలం ఒక నదిలా కాకుండా.. అద్భుతమైన పర్యావరణ, సాంస్కృతిక , గొప్ప ప్రజా ఆస్తిగా మార్చడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా హైదరాబాద్ నగరానికి ఒక సరికొత్త పర్యాటక హంగులు తోడవుతాయని, పర్యావరణ రక్షణకు కూడా ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. కేంద్ర రక్షణ శాఖ ఇచ్చిన ఈ గ్రీన్ సిగ్నల్‌తో గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పనులు మరింత వేగంగా ముందుకు సాగనున్నాయి.మూసీ పునరుజ్జీవం, రివర్ ఫ్రంట్ అభివృద్ధి విజన్‌లో ఇదో మైలురాయన్నారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని పర్యావరణ, సాంస్కృతిక, ప్రజా ఆస్తిగా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## 'లవ్ గురూ'గా మారిన రాజమాత.. రమ్యకృష్ణ హోస్ట్‌గా డేటింగ్ రియాలిటీ షో!



రాజమాత శివగామిగా పాన్ ఇండియా స్థాయిలో మెప్పించిన సీనియర్ నటి రమ్యకృష్ణ సరికొత్త అవతారంలో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యారు. లవ్ ఫెయిల్ అయిన వారి కోసం ఆమె 'లవ్ గురూ'గా మారి సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ 'బానిజే ఏషియా' సరికొత్త కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్న తమిళ డేటింగ్ రియాలిటీ షో 'సెకండ్ లవ్'కు రమ్యకృష్ణ హోస్ట్‌గా వ్యవహరించనున్నారు. ఈ షో త్వరలోనే ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'జియో హాట్‌స్టార్'లో స్ట్రీమ్ కానుంది.

'సెకండ్ లవ్' కాన్సెప్ట్ ఏంటి?


జీవితంలో ప్రేమ విఫలమై, బ్రేకప్ లేదా విడాకులతో బాధపడుతూ ఒంటరిగా ఉన్న 12 మంది సింగిల్స్ (యువతీ యువకులు) ఈ షోలో కంటెస్టెంట్లుగా పాల్గొంటారు. గత చేదు జ్ఞాపకాలను మర్చిపోయి, తమ జీవితంలో రెండోసారి ప్రేమను వెతుక్కునేందుకు ఈ షో వారికి ఒక వేదిక కానుంది. ఒకే విల్లాలో ఉండే ఈ కంటెస్టెంట్లు రకరకాల టాస్కులు, భావోద్వేగపూరితమైన చర్చల ద్వారా ఒకరినొకరు అర్థం చేసుకుంటారు.రమ్యకృష్ణ పాత్రహోస్ట్‌గా రమ్యకృష్ణ ఈ 12 మంది కంటెస్టెంట్ల భావోద్వేగాలను పంచుకుంటూ వారు మళ్లీ మనసు విప్పి ప్రేమించడానికి ఒక మార్గదర్శిగా తోడుంటారు. షో ముగిసే సమయానికి వారు తమకు నచ్చిన భాగస్వామిని ఎంచుకుని సరికొత్త జీవితాన్ని ప్రారంభించవచ్చు.ఈ షోకు సంబంధించిన అఫీషియల్ పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు. ఇందులో గాయపడిన గుండెకు రమ్యకృష్ణ ప్యాచ్-అప్ చేస్తూ కనిపిస్తున్న లుక్ ప్రేక్షకులు, ముఖ్యంగా నేటి జెన్-జీ యూత్‌ను బాగా ఆకట్టుకుంటోంది. 'మరో అవకాశం.. మరో ప్రేమకథ' అనే క్యాప్షన్‌తో ఈ షోపై ఆసక్తిని పెంచేశారు.


సినిమాల్లోనూ బిజీ బిజీ..

ఓ ఓటీటీలోకి గ్రాండ్‌గా ఎంట్రీ ఇస్తూనే మరోవైపు సినిమాల్లోనూ రమ్యకృష్ణ బిజీగా ఉన్నారు. సూపర్ స్టార్ రజినీకాంత్ సరసన ఆమె నటించిన బ్లాక్‌బస్టర్ సినిమా 'జైలర్' సీక్వెల్ 'జైలర్ 2'లో నటిస్తున్నారు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రాబోతున్న ఈ క్రేజీ సీక్వెల్‌లో ఆమె తన పాపులర్ 'విజయ ముత్తువేల్ పాండియన్' పాత్రను మరోసారి పోషిస్తున్నారు. ఈ సినిమాలో ఎస్.జె. సూర్య కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు.

## సమంతపై రామ్ చరణ్ ప్రశంసలు.. అసాధారణ ధైర్యశాలి అంటూ ట్వీట్

నేడు విడుదలైన సమంత తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' నేపథ్యంలో ఆమెను 'అసాధారణ ధైర్యవంతురాలు' అంటూ కొనియాడారు. ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి సానుకూల స్పందన లభిస్తున్న తరుణంలో చరణ్ చేసిన అభినందనలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ఈ సందర్భంగా రామ్ చరణ్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, "ప్రియమైన సమంత, మీరు ఎల్లప్పుడూ అసాధారణమైన శక్తి, సౌందర్యం మరియు ఆత్మవిశ్వాసం కలిగిన మహిళ" అని పేర్కొన్నారు. "'మా ఇంటి బంగారం' సినిమా గురించి అద్భుతమైన విషయాలు వింటున్నాను. ఈ విజయాన్ని అందుకున్న మీకు, చిత్ర బృందానికి నా హృదయపూర్వక అభినందనలు. మీ అందరి విజయం పట్ల నేను ఎంతో సంతోషిస్తున్నాను" అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.రామ్ చరణ్ ప్రశంసలపై సమంత స్పందిస్తూ, ఈ మాటలు తనకు, తన చిత్ర బృందానికి ఎంతో విలువైనవని బదులిచ్చారు. నందిని రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సమంత స్వయంగా నిర్మించడం విశేషం. ఇందులో వాస్తవిక యాక్షన్ సన్నివేశాల్లో ఆమె డూప్ లేకుండా నటించి మెప్పించారు. మయోసైటిస్ అనే ఆటో ఇమ్యూన్ వ్యాధితో పోరాడి, కొంతకాలం సినిమాలకు విరామం తీసుకున్న తర్వాత సమంత వరుసగా సినిమాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, 'మా ఇంటి బంగారం'పై ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది.






## 'మా ఇంటి బంగారం' కోసం నిజంగానే దెబ్బలు తిన్నా, రక్తం వచ్చింది: సమంత

**నా నిజ స్వరూపానికి 'స్వర్ణ' పాత్ర చాలా దగ్గరగా ఉంటుందని వెల్లడి**

**సినిమాలో డూప్ లేకుండా రియలిస్టిక్ యాక్షన్ చేశానని స్పష్టం**

**ఈ చిత్రం కోసం నిజంగానే దెబ్బలు తిన్నా, రక్తం చిందించానన్న సమంత**

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తూ, స్వయంగా నిర్మించిన తాజా చిత్రం 'మా ఇంటి బంగారం'. ఇవాళ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా సమంత పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సోషల్ మీడియా వేదికగా అభిమానులతో ముచ్చటించిన ఆమె, ఈ సినిమాలోని తన పాత్రకు ఎందుకు అంతగా కనెక్ట్ అయ్యారో వివరించారు. 'మా ఇంటి బంగారం'లోని స్వర్ణ పాత్రలో ఉన్న 'దృఢ సంకల్పం' అనే ఒక్క లక్షణం తనను ఎంతగానో ఆకట్టుకుందని, ఆ పాత్రతో ప్రేమలో పడేలా చేసిందని ఆమె వెల్లడించారు.ఇంతవరకు తాను తెలుగులో పోషించిన పాత్రలన్నింటిలోకీ, తన నిజ స్వరూపానికి అత్యంత దగ్గరగా ఉన్న పాత్ర 'స్వర్ణ' అని సమంత పేర్కొనడం విశేషం. ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆమె ఈ విషయాన్ని తెలిపారు. ఇది ఆమె అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.ఇక, ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాల గురించి మీడియా సమావేశంలో సమంత మాట్లాడుతూ.. "ఈ సినిమాలో ఎక్కడా స్లో మోషన్ షాట్స్, బిల్డప్ షాట్స్ వంటివి ఉండవు. యాక్షన్ సన్నివేశాలు చాలా రియలిస్టిక్‌గా ఉంటాయి. అవి నిజమైన పంచులు. వాటి చిత్రీకరణ సమయంలో నాకు కూడా దెబ్బలు తగిలాయి, రక్తం వచ్చింది. అన్ని యాక్షన్ సీన్స్ నేనే స్వయంగా చేశాను. అందుకే అవి ప్రేక్షకులకు అంతగా కనెక్ట్ అవుతున్నాయి" అని వివరించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌లో, రెండేళ్ల నిరీక్షణ తర్వాత తన ప్రియుడి ఇంటికి వచ్చిన స్వర్ణకు అక్కడ పలు ప్రశ్నలు ఎదురవుతాయి. కులం, వంట, తోబుట్టువులు వంటి ప్రశ్నలతో ఆమెను విసిగిస్తారు. అయితే, "నేనెవరో మీకు తెలుసా?" అని ఆమె ఎదురు ప్రశ్నించడం ఉత్కంఠ రేపుతుంది. "కోడలికి అందం, సన్నగా ఉండటం, వంట చేయడం వంటి ఎన్నో లక్షణాలు ఉండాలని ఆశిస్తారు. కానీ నాలో ఆ లక్షణాలు ఏవీ లేవు. నాలో ఒకే ఒక్క గుణం ఉంది. నా కుటుంబాన్ని కాపాడుకోవడానికి ఎంతకైనా తెగిస్తాను" అని ఆమె చెప్పే డైలాగ్, పాత్రలోని ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని తెలియజేస్తుంది. ఈ డైలాగ్ ద్వారానే చిత్ర కథాంశం ఏమిటో స్పష్టమవుతోంది